

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 124 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 01, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# వ్యక్తిని చంపారు.. వ్యక్తిత్వాన్ని చంపుతున్నారు !

పాస్టర్ కుటుంబానికి అండగా నిల్వనున్న మాజీ సీఎం జగనన్న

నిజంగా భగవంతుని నమ్మే భక్తుల నిజస్వరూపం ఇదేనా.!?

పాస్టర్ హత్య కేసులో భయంకరమైన క్రిమినల్ సీన్స్ క్రియేట్ చేస్తున్నారు ఇదంతా ఎవరి పాపం

విచారణ విభాగాలు ప్రభుత్వానికి తొత్తులుగా మారాయా.!?

మీ జేజమ్మలు దిగొచ్చిన ముమ్మాటికి పాస్టర్ మృతి హత్యే

క్రైమ్ సీనును నిరూపించాల్సిన అధికారులు బలపరుస్తున్నారు?

మీరు... మీరు... తన్నుకు చావండి మేము ఆనందిస్తాం అన్నట్లుగా ఉంది ఆంధ్ర కూటమి ప్రభుత్వ పరిపాలన

సీఎం చంద్రబాబు గారు "మీ "50 సంవత్సరాల రాజకీయ అనుభవం ఇదేనా.!?

ఇదే సంఘటన రాజకీయ నాయకుల కుటుంబాల్లో జరుగుతే సుప్రీంకోర్టు న్యాయవాదులు కూడా రంగంలోకి దిగేవారు

డాక్టర్ బరిగెల శివ

## ట్విట్టర్ వేదికగా రంగంలోకి దిగిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

మానవ స్వభావం జంతు స్వభావం కన్నా, మృగాల స్వభావం కన్నా దిగజారి పోతుందని నేడు తెలుగు రాష్ట్రాల్లో పాస్టర్ హత్య కేసుపై జరుగుతున్న పరిస్థితులను విశ్లేషిస్తూ డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా పరిగణించారు. భారతదేశంలో ఏ ధర్మములోనైనా ప్రతి మానవుడు విశ్వసించేది భగవంతుడినేనని అలాంటి భగవంతుని స్వరూపాన్ని విశ్వాసంతో ఆరాధిస్తూ,మొక్కుకుంటూ, భక్తి ప్రదర్శనలు కొనసాగిస్తున్న వారంతా దైవంపై చూపిస్తున్న విశ్వాసాన్ని పక్కనెట్టి ఏ ధర్మంలో చెబుతుందో ఏమోగానీ కొంత శాతం మనుషులు

- మిగతా 5లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## నింగికేగిసిన "అరుణతార"కామ్రేడ్ రేణుక






హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

చత్తీస్గడ్ ఎన్కౌంటర్‌లో మహిళా మావోయిస్టు నాయకురాలి మృతి ఈరోజు ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు మరణించారు. ఎన్ కౌంటర్ మృతురాలి గుర్తింపు ఎస్పీ గౌరవ్ రాయ్ వెల్లడించారు. దంతే వాడ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మహిళా మావోయిస్టు గుర్తింపు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు. చైతుది వరంగల్ జిల్లా కడవెండి గ్రామం ఆమె 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు. మృతురాలి స్వస్థలం వరంగల్ జిల్లా కడవెండి నివాసి ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి దండకారణ్యంలో..

- మిగతా 5లో..



4

## హైదరాబాద్‌లో వ్యాన్ గార్డ్ గ్లోబల్ కేపబులిటీ సెంటర్

ప్రపంచ ప్రముఖ కంపెనీలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్లకు కేంద్రంగా మారుతోంది. తాజాగా వ్యాన్ గార్డ్ సంస్థ కూడా తమ కేపబులిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకూ వ్యాన్‌గార్డ్ సంస్థకు మన దేశంలో ఆఫీసు లేదు. తొలి సారిగా హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. - హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

## ఉద్యోగుల పదోన్నతుల్లో ఊహించని మోసం

ఎస్సీ ఉద్యోగుల్లో పదోన్నతుల్లో గందరగోళం

జీవో నెంబర్ 2 పారా నెంబర్ "డి " పదోన్నతుల్లో పరిపూర్ణత లోపం కనిపిస్తుంది

షెడ్యూల్ క్యాస్ట్ ఉద్యోగులకు 15శాతం రిజర్వేషన్ వర్గీకరణకు క్యాటగిరి రూపంలో అనువదించాలి

15శాతం కలిపి పదోన్నతులు ఇస్తామంటే ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్స్ హక్కులు ఎటు పోవాలి

జీవో 2 సవరణకు ఎస్సీ ఉద్యోగుల డిమాండ్ : డాక్టర్ బరిగెల శివ

5



## రాజీవ్ యువ వికాసం ప్రతిష్టాత్మక పథకం

3

పదివేల కోట్లు వెచ్చిస్తున్నాం

ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండి

వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

వివరాలు 3లో

జై భీమ్ POWER OF PEOPLE

# సంపాదకీయం

## శరీర ధర్మశాస్త్ర పితామహుడు

శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళుతుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు. మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబంధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 – జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకు డయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగు తున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించేవారు. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హారోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చు కొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొంద గలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసు కోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది. 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళుతుందని తెలుసు కున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయా కారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. 1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు – సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ – ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు. ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూచి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు. 1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.

## అణు ఒప్పందంపై ప్రత్యక్ష చర్చలకు తిరస్కరణ

టెహ్రాన్: అణు ఒప్పందంపై అగ్రరాజ్యంతో ప్రత్యక్ష చర్చల ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్టు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ వెల్లడించారు. దీంతో ట్రంప్ లేఖపై టెహ్రాన్ ఏలా స్పందిస్తుందన్న దానిపై అధికారికంగా స్పష్టత వచ్చింది. ఇరాన్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించాక, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి లేఖ రాసినట్టు చెప్పారు. "రెండు పక్షాల మధ్య ప్రత్యక్ష చర్చల అవకాశాన్ని తిరస్కరించాం. అయితే.. పరోక్ష చర్చలకు దారులు తెరిచే ఉన్నాయి" అని పెజెష్కియాన్ తెలిపారు. ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘీ సైతం పరోక్ష చర్చలకు మార్గం తెరిచే ఉందని వ్యాఖ్యానించారు. తమ దేశం విషయంలో ప్రత్యర్థుల వైఖరిలో మార్పు రానంతవరకు ప్రత్యక్ష చర్చలకు అవకాశం లేదని తేల్చి చెప్పారు. అయితే, ట్రంప్ పరోక్ష చర్చలకు అంగీకరిస్తా రా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ట్రంప్ మొదటి హయాంలో టెహ్రాన్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. అప్పటినుంచి అనేక ఏండ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకోడానికి ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. "టెహ్రాన్ ముందు రెండు మార్గాలున్నాయి. సైనిక శక్తి, లేదా ఒప్పందం చేసుకోవడం. ఒప్పందానికే నేను ప్రాధాన్యం ఇస్తా. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయాలనుకోవడం లేదు. చర్చలకు వస్తారని ఆశిస్తున్నా. అలా చేయడమే వారికి ప్రయోజనకరం" అని ట్రంప్ పేర్కొన్నారు. కాగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. బాంబు దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు.

# మావోయిస్టులతో చర్చలే పరిష్కారం!

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. (ఆ హక్కు ఇప్పటికున్న చట్టాన్నీ, సంప్రదాయాన్నీ దాటిపోయేది కావచ్చు. లేదా ఏ చట్టమూ ఏ సంప్రదాయమూ ఒప్పుకోజాలనిది కావచ్చు.) అంటారు మానవ హక్కుల నేత డాక్టర్ కే. బాలగోపాల్. ఇది మావోయిస్టులు, పాలకులు ఇరువర్గాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం. పౌర సమాజం సైతం ఆలోచించాల్సిన అంశం. ఇప్పుడు డాక్టర్ కే. బాలగోపాల్ విశ్లేషణ మరింత చర్చ జరుగాల్సిన సందర్భమిది. ఎందుకంటే క్రమంగా మావోయిస్టుల భావజాలానికి బహిరంగంగా ప్రజలు అండగా నిలిచే పరిస్థితి లేదు. మావోయిస్టులు కోరుకునే వ్యవస్థను ప్రజలు తమ హక్కుగా భావించే పరిస్థితి కూడా లేదు. ఇదే పాలకులకు వరంగా మారి చట్టంలోనూ సంప్రదాయంలోనూ లేని కొత్త హక్కు అన్నట్లుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ దేశపౌరులపైనే ( మావోయిస్టులు కూడా మనుషులే, ఈదేశ పౌరులే అనే భావంతో చెప్తున్న మాట ఇది ) ఈ దేశ సైన్యంతో యుద్ధం చేయిస్తున్నారు. మరోవైపు తమ భావజాలాన్ని ప్రశ్నించినా లేదా ఏమాత్రం అభ్యుదయంగా ఆలోచించినా వారిని ప్రమాదకరంగా భావించి మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై, ఖ్యూరాూ ఉపా, దేశద్రోహం చట్టం క్రింద అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, మరి కొందరు కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది. పాలకులు తమకు వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పక్షాలను గానీ సహించలేకపోతుందనే ఆరోపణల్లో నిజం లేకపోలేదు. ఎందుకంటే ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడుతూనే ఉంది. దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో తెచ్చిన చట్టాలు కూడా ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే. ఇవన్నీ పాలకుల తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అయితే ముందే చెప్పినట్లుగా.. ఒక హక్కును మనం



కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. ఈ విషయం సరిగ్గా ఇప్పుడు మావోయిస్టులు, పాలకులు అన్వయించుకున్నప్పుడు ఖచ్చితంగా ఒక ప్రశ్న తలెత్తుతుంది. మావోయిస్టులు చట్టంలోనూ, సంప్రదాయంలోనూ లేని హక్కు కోసం వారి ఆచరణ ఉన్నట్లు పాలకులు భావించినట్లైతే మరి ఏ చట్టంలోను ఏ సంప్రదాయంలో ఉన్న హక్కులాగా ఆపరేషన్ కగార్ పేరుతో పాలకులు మావోయిస్టులపై యుద్ధానికి దిగినట్లు..? చట్టంలో ఉన్నహక్కును, ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా, రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛా హక్కును ఉపయోగించుకునే మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామ్యిక వాధులపై అర్బన్ నక్సల్స్ ముద్రవేసి, ఆ పేరుతో చంపడమో, లేక బంధించడమో, లేక కేసులు పెట్టి భయపెట్టడమో చేస్తున్నారంటే ఏ చట్టంలోని, ఏ సంప్రదాయంలోని హక్కుతో పాలకులు చేస్తున్నట్లు..? ఇప్పటివరకు అధికారిక సమాచారం ప్రకారం 20214 %-% 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 8719 'ఉపా' కేసులు నమోదయ్యాయంటే అతిశయోక్తి కాదు. అయితే వాటిలో శిక్షలు పడినవి 222 మాత్రమే. ఆ ఎనిమిదేండ్లలో 14,809 మంది ఉపా కింద అరెస్టయితే, 356 మందిపైనే నేరాభి యోగాలు రుజువయ్యాయి. ఉపా కేసుల బనాయింపు పాలకుల కనుసన్నల్లోనే సాగుతోందనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈ చర్యలను ప్రజాస్వామ్య పాలనకగా చూడగలమా..? ఇక మావోయిస్టులపై యుద్ధంలో 2000వ సంవత్సరం నుండి 2025 మార్చ్ 21 వరకూ భారత దేశవ్యాప్తంగా 5549 సంఘటనలు నమోదు అయినట్లు ఒక అంచన. ఈ సంఘటనలల్లో పోలిసులు, భద్రత దళాల మరణాల సంఖ్య 2704 కాగా, మావోయిస్టుల మరణాల సంఖ్య 4712 మందిగా ఉన్నది. ఈ ప్రాణ నష్టానికి, ఈ యుద్ధానికి ఈ పేరుతో సమాజంలో ఉన్న అలజడికి ఇరుపక్షాలు బాధ్యులే అనేది గుర్తించాలి. మావోయిస్టులు చట్టం, సంప్రదాయంలోనూ రెండో హక్కు కోసం ఉద్యమించడం నేరమైనప్పుడు, ఒక భావజాలాన్ని యుద్ధంతో అంతమొందించాలని చూడటం కూడా పాలకులకు తగదు. ఇది మావోయిస్టులు కోరుకునే హక్కులాగే పాలకులు కూడా మరో హక్కు కోసం చేస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది. అది ఈ దేశంలో ఏ భావజాలం లేకుండా పాలకులు చెప్పే భావజాలమే ఫైనల్ గా ఉండాలని అది హక్కుగా భావించి చేస్తున్న యుద్ధం లాగా మిగిలిపోతుంది. అందుకోసమే అటు మావోయిస్టులు, ఇటు పాలకవర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. యుద్ధం ఫలితాలు చరిత్రలో రక్తపు చరిత్రగా లిఖించబడుతున్నప్పుడు మరో పరిష్కార మార్గాన్ని ఎంచుకోవడానికి సిద్ధపడటంలో వెనుకాడాల్సిన అవసరం లేదు. అందుకే యుద్ధం కంటే శాంతియుత చర్చలతో రాజకీయ పరిష్కారానికి మావోయిస్టులు, పాలకులు సిద్ధపడాలి. అందుకు ఇరువర్గాలు సంసిద్ధంగా ఉండాలి. దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామిక వాదులు, పౌరసమాజం చర్చలకు దారులు వేయాలి. మావోయిస్టులు, పాలకులు అందుకు ద్వారాలు తెరువాల్సిన అవసరం ఉంది. అలాంటప్పుడే ప్రజాస్వామ్యానికి మేలు.

# వైవిధ్య పాత్ర చిత్రణలు మధురాంతకంకే సొంతం

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

400కు పైగా కథలు, రెండు నవలలు, నవలికలు, నాటకాలు, గేయాలు, సాహితి వ్యాసాలు రచించిన మధురాంతకం రాజారం (అక్టోబర్ 5, 1930 – ఏప్రిల్ 1, 1999) తెలుగు సాహితీ ఉన్నతికి చేసిన కృషి అనన్య సామాన్యం. తెలుగు సాహిత్యపు మాధుర్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప కథకులు. . ఆయన ఎక్కువగా తమిళ రచనలను తెలుగులోకి అనువదించారు. ఆయన కథలు అనేకం తమిళ, కన్నడ, హిందీ, ఆంగ్ల భాష లలోకి అనుమతించ బడ్డాయి. చిన్ని ప్రపంచం – సిరివాడ నవల రష్యన్ భాషలోకి తర్జుమా చేయబడి ప్రచురితమైంది. 1993 లో మధురాంతకం రాజారాం కథలు పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. మధురాంతకం రాజారాం చిత్తూరు జిల్లా మొగరాల గ్రామంలో 1930, అక్టోబర్ 5న ఆది లక్ష్మమ్మ, విజయరంగం పిళ్ళై దంపతులకు జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య ఒక ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. 1945 లో చిత్తూరులోని జిల్లా బోర్డు హైస్కూలు (ప్రస్తుతం పి. సి. ఆర్ కళాశాల) నుంచి ఎస్. ఎస్. ఎల్. సి పూర్తి చేశారు. చదువుకునే రోజుల నుంచి ఆయన సాహిత్యం పట్ల అభిరుచి కలిగి ఉండేవారు. రాజారాం వృత్తి రీత్యా ఉపాధ్యాయులు. ఆయన ప్రాథమిక విద్య ఒక ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. 1945 లో చిత్తూరు లోని జిల్లా బోర్డు హైస్కూలు (ప్రస్తుతం పి. సి. ఆర్ కళాశాల) నుంచి ఎస్. ఎస్. ఎల్. సి పూర్తి చేశారు. ముందు గేయ రచయితగా తన రచనా ప్రస్థానం ప్రారంభించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. ఆయనకు ఆంధ్రపత్రిక, భారతి లాంటి పత్రికలతో పరిచయం ఏర్పడింది. అందులో రచనలు, పద్యాలు, గేయాలు చదివి ఆయన సాహితీ రంగం వైపు ఇంకా ఉత్తేజితులు కావడం జరిగింది. 1951లో ఆయన రాసిన పరమానంద శిష్యులు అనే కథా గేయం ఆంధ్రపత్రికలో ప్రచురితమైంది. ఆయన రాసిన మొట్టమొదటి కథ కుంపట్లో కుసుమం. 1968 లో ఆయనకు ఉత్తమ కథకుడిగా సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. తెలుగులో మలితరం కథా రచనలో రాజారం దొక భిన్నమైన శైలి. వందలాది కథలలో అమోఘమైన వైవిధ్య భరిత పాత్ర చిత్రణలు ఆయనకే ప్రత్యేకం. పోలికలు ఏ మాత్రం లేని విభిన్న వ్యక్తిత్వాలు దర్శనం ఇస్తాయి. ఆయన పాత్రలు వాస్తవాలకు ప్రతిరూపాలు. పలు రకాల మనుషులు, భిన్న మనస్తత్వాలు, గ్రామీణ జీవితాలు, మధ్యతరగతి మానవులు, సగటు మనిషి సమస్యలు ఆయన కథా వస్తువులు. గ్రామీణ వాతవరణంలో పుట్టిపెరిగి, టీచరుగా పల్లెటూళ్ళు తిరుగుతూ, పలురకాల మనుషులను, భిన్న మనస్తత్వాలను లోతుగా, అత్యంత సమీపంగా చూసే అవకాశం ఆయనకు కలిగింది. ఆ అనుభవాలే కథల రూపంలో వ్యక్తీకరించ బడి, విడమరిచి చెప్ప బడి, గ్రామీణ జీవితానికి, మధ్య తరగతి మానవుల మానసిక ప్రవృత్తులకు, సగటు మనిషి సమస్యల భిన్నత్వాలకు నిలువుటద్దంగా నిలిచాయి. ఆయన రాసిన కథలన్నీ మనకు నిత్య జీవితంలో మన చుట్టూ జరిగినట్టే ఉంటాయి. ఆయన కథలు మాత్రమే కాక, నవలలు, నాటకాలు, గేయాలు, వ్యాసాలు కూడా ఎన్నో రాశారు. 1968 లో తాను వెలిగించిన దీపాలు కథా సంపుటికకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం. అనువాద రచనకు తంజావూర్ విశ్వ విద్యాలయం వారి అవార్డు, 1990 లో గుంటూరు అరసం వారిచే కొండేపూడి శ్రీనివాసరావు సాహితీ సత్కారం, 1991 లో గోపీచంద్ సాహితి సత్కారంబీ 1993 లో మధురాంతకం రాజారాం కథలు పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతిబీ 1994 లో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌బీ 1996 లో అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి ప్రతిభామూర్తి పురస్కారం లభించాయి. ఆయన 1999, ఏప్రిల్ 1వ తేదిన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# డిజిటల్ ప్రపంచం ప్రతిక్షణం.. ఫూల్స్ అవుతూనే ఉన్నాం!

"తాజా సమాచారం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు తాను ఇటీవల తీసుకున్న నిర్ణయాలన్నింటినీ వెనక్కి తీసుకున్నారనే వార్త ప్రపంచ మానవాళిని ఆనంద డోళికల్లో ముంచేస్తున్నది. అదే విధంగా ప్రపంచ ప్రజలు స్మార్ట్‌ఫోన్‌పై విరక్తి చెంది నేటి నుంచి వాడడం మానేశారనే వార్త కూడా సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది". ఈ వార్తలను మీరు నమ్మడం లేదు కదా ! మీరు నమ్మినట్లైతే మీరు పప్పులో కాలేయినట్లే, ఏప్రిల్ ఫూల్ అయినట్లే. నేటి డిజిటల్ మార్కెట్‌లో వినియోగదారుడు నిత్యం ఫూల్ అవుతూనే ఉన్నాడు. ఒకటి కొంటే వంద ఉచితం అంటూ ఊదరగొట్టడం, అందమైన అబద్ధాల ప్రకటనలతో మోసాలు చేయడం, మా రుద్రాక్షలు కొంటే మీకు అదృష్ట దేవత అంటువ్యాధి వలె సోకుతుందంటూ పలు విధాలుగా మనం వినియోగదారులుగా నిత్యం సత్యంగా ఫూల్ అవుతూనే ఉన్నాం. అనాదిగా ప్రపంచ దేశాలు 01 ఏప్రిల్ రోజున "ఏప్రిల్ ఫూల్స్ డే" లేదా "ఆల్ ఫూల్స్ డే" నిర్వహించుకోవడం చూస్తేనే ఉన్నాం. ఆత్మీయులను సరదాగా ఆట పట్టించడం, క్షణ కాలం పాటు అబద్ధాలతో సహచరులు లేదా బంధువులను ఆశ్చర్యచకితులను లేదా ఫూల్ చేయడం, లేని దానిని ఉన్నట్లు లేదా ఉన్న దానిని లేనట్లుగా భ్రమింపజేయడం, జోక్స్ వేసుకొని నవ్వుకోవడం, చిలిపిగా ఒకరినొకరు మోసం చేసుకోవడం, అబద్ధపై వార్తలను సామాజిక మాద్యమాల్లో పోస్ట్ చేయడం లాంటి పలు ప్రవర్తనలతో ఏప్రిల్ ఫూల్ అంటూ సంతోషంగా గడపడం "ఆల్ ఫూల్స్ డే"కు మాత్రమే సొంతం. చారిత్రక నేపథ్యాలను తవ్వి చూస్తే ఏప్రిల్ ఫూల్స్ డే జననం 1582కు చెందుతుంది. ఫ్రాన్స్‌లో 01 ఏప్రిల్ రోజున ప్రారంభం అయ్యే జూలియన్ క్యాలెండర్ నుంచి 01 జనవరిన ప్రారంభమయ్యే గ్రిగోరియన్ క్యాలండర్‌కు మారిన సందర్భంలో ప్రజల కొంత అసౌకర్యానికి లోనుకావడం, ఈ మార్పును అర్థం చేసుకోలేదని వారిని ఏప్రిల్ ఫూల్‌గా గేలి చేయడం ఆచారంగా మారి, కాల క్రమంలో అన్ని దేశాలకు విస్తరించడంతో ఏప్రిల్ ఫూల్ డే బహుళ ప్రచారంలోకి వచ్చింది. మరో వివరణ ప్రకారం హిలారీ అనే పురాతన రోమ్ పండుగలో రుతువులు మారుతూ వాతావరణ మార్పులు అసంబద్ధంగా ఉండడంతో ఏప్రిల్ ఫూల్ అంటూ ఒకరినొకరు ఆట పట్టించుకోవడం జరిగేదని కూడా తెలుపబడింది. బైబిల్ ఆచారం ప్రకారం 'నోహ' అనే పాత్ర తొలి ఏప్రిల్ ఫూల్ అయ్యాడని తెలుపుతున్నది. వ్యాపార సామ్రాజ్యాలు, క్రీడలు, రెస్టారెంట్లు లాంటి అనేక స్థలాల్లో కూడా 01 ఏప్రిల్ రోజున ఆల్ ఫూల్స్ డేను సరదాగా ప్రదర్శించడం జరుగుతూ వస్తున్నది. హానికరం కాని, మరొకరి మనసు నొప్పించని జోక్స్, అవమానకరం కాని అవాస్తవ సమాచారాలు, ఆట పట్టించే సందర్భాలతో కొనసాగుతున్న ఆల్ ఫూల్స్ డే ప్రపంచ మానవాళిని సంతోష సాగరంలో ముంచేయడంతో పాటు మానసిక సాంత్వన చేకూర్చడం జరుగుతున్నది. నేటి ఏప్రిల్ ఫూల్ డే సరదాగా గడపాలని, మన వల్ల మరొకరి మనసు నొచ్చుకోకూడదని అర్థం చేసుకుంటూ ఆనందంగా ఆల్ ఫూల్స్ డేను జరుపుకుందాం. దైనందిన వేగవంతమైన జీవన విధానం లోంచి కొంత సమయాన్ని కేటాయించి ఏప్రిల్ ఫూల్ అంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ ఈ రోజైనా ఉల్లాసంగా గడుపుదాం.

# రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించిన రాష్ట్ర ప్రభుత్వం









**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగించి నందున జిల్లాలోని నిరుద్యోగ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,ఓ బి సి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారీలు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం అమలలో భాగంగా వరంగల్ జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 11,414 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకు గాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. రాజీవ్ యువవికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని, అలాగే మున్సిపల్ గార్బేజ్ ట్రాక్టర్ ద్వారా టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా మండల,మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబిసి, ఈబిసి యువతను కలెక్టర్ కోరారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి సందేహాల నివృత్తికి ఎంపీడీవోల ద్వారా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ ల ద్వారా ఆఫ్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరము సంబంధిత అధికారులతో సమీక్షించి ఏప్రిల్ 3న జిల్లా పరిధి డిస్టిక్ లెవెల్ కన్సల్టెన్సీ కమిటీ ద్వారా బ్యాంకర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి ఈ సదస్సుకు సంబంధిత కుల సంఘాలు, దరఖాస్తుదారులను ఆహ్వానించి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయాలని ఎల్ డి ఎం హవేలీ రాజును ఆదేశించారు. ఈ పథకం అమలుకు జిల్లాలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. జిల్లామంత్రులు, శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి దరఖాస్తుల వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, ప్రజలకు రాజీవ్ యువ వికాస్ పథకము విధివిధానాలను తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పనిచేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2 నుండు జూన్ 9 వరకు సాంక్షన్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించడంలో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు గాను అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఆన్లైన్ పోర్టల్ నుండి కేవలం ఖాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలన్నారు . ఇక పై ఎలాంటి అప్లికేషన్లను ఆన్లైన్లో అనుమతించవద్దని, ఇదివరకు ఆన్లైన్ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తుల కాపీలను ప్రింట్ తీసి ఉంచుకోవడంతోపాటు ,డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు . ఇకపై రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తులను మండల ప్రజా పాలన సేవ కేంద్రాలలో తీసుకోవాలని, దరఖాస్తులను పూర్తిచేసి మండల ప్రజా పాలన కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన కేంద్రాలలో ఇవ్వాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబిసి, ఈబీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రాజీవ్ యువ వికాస పథకం లో నాణ్యతను ఏ విధంగా పెంపొందింప చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని ,ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రాం రెడ్డి,డిఆర్డిఓ కౌసల్యాదేవి. బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్ష్మి సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# రాజీవ్ యువ వికాసం ప్రతిష్టాత్మక పథకం

**పదివేల కోట్లు వెచ్చిస్తున్నాం**
**ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండి**
**వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. జూన్ 2 నుంచి 9 వరకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజకవర్గం అంతటా శాంక్షన్ లెటర్లు అందజేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాలని కోరారు. జూలై మొదటి వారం కల్లా గ్రౌండ్ ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# రాజుల కొత్తపల్లి గ్రామంలో మార్పు ప్రారంభం

**గతంలో జరిగిన అవినీతిని భయటపెడుతున్నా యువత**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాజులకొత్తపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ నిధులు, వనరులు కొందరు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి దుర్వినియోగం జరిగింది, గ్రామ అభివృద్ధి ఆగిపోయిన పరిస్థితి కనిపించింది. ఈ అన్యాయాన్ని అర్థం చేసుకున్న గ్రామ యువత, సమష్టిగా ముందుకు వచ్చి ఈ అవినీతిని ప్రశ్నించడం మొదలుపెట్టింది. గత పది నెలలుగా, గ్రామ యువత అభివృద్ధికి తామే బాధ్యత వహించాలని నిర్ణయించుకుంది. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయడం, నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకోవడం, గ్రామంలోని సమస్యలను అధికారులకు తెలియజేయడం వంటి చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా జోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపెల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ %-% "ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే అవినీతి మొదటగా తొలగాలి. యువత గళమెత్తి నిలబడితే మార్పు కచ్చితంగా సాధ్యమే దీనికి నిదర్శనం మన గ్రామమే.



రాజుల కొత్తపల్లి గ్రామం ఇప్పుడు మార్పు దిశగా ముందుకు వెళుతోంది మరియు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ యువతకు అండగా ఉండాలి" అని తెలియజేశారు. ప్రస్తుతం రాజుల కొత్తపల్లి గ్రామంలో యువత చేపట్టిన చర్యలు వలన మంచి ఫలితాలను అందిస్తున్నాయి. అధికారులు కూడా దీనిపై స్పందిస్తూ గ్రామ అభివృద్ధికి మద్దతుగా ముందుకు వస్తున్నందుకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు అనిల్ కుమార్ తెలిపారు.

## యాదగిరి జిల్లాలో మాదిగ వర్గానికి చెందిన నరసప్పపై పెట్రోల్ పోసి నిప్పు





**యాదగిరి జిల్లా (కర్ణాటక) జై భీమ్ న్యూస్ :**

యాదగిరి జిల్లా గుర్మత్కల్ తాలూకా పుట్పాత్ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మాదిగ సామాజికవర్గానికి చెందిన నర్సప్ప (రామప్ప ఊరడి తండ్రి)పై ముస్లిం వర్గానికి చెందిన యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో నరసప్ప తీవ్ర గాయాలపాలై ప్రాణాలతో పోరాడుతున్నాడు. స్థానికులు వెంటనే నారాయణపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అఖిల భారత బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.బి.వాసు సంఘటన గురించి తెలియగానే సంఘటన స్థలానికి వెళ్లి సందర్శించి, నర్సప్ప కుటుంబాన్ని కలుసుకుని అతనికి భరోసా ఇచ్చారు. వాసు మాట్లాడుతూ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ను కోరారు. ఈ ఘటనతో గ్రామంలో కలకలం రేగడంతో పాటు నిందితులను అరెస్టు చేసి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు మొదలుపెట్టారు. ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.

**భారీ బహిరంగ సభకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్..**

భారీ బహిరంగ సభ నిర్వహించి కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కెసిఆర్ నిర్ణయించిన క్రమంలో భారీ బహిరంగ సభకు ఇప్పటి నుంచే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్ తో పాటు సభ నిర్వహణ స్థలాన్ని ఇటీవల పరిశీలించారు.

**పది లక్షల జన సమీకరణ లక్ష్యం..**

బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, వొడితెల సతీష్ బాబు తదితరులు ఇప్పటికే సభా స్థలాన్ని పరిశీలించారు. అధినేత ఆదేశాలతో జన సమీకరణ పైన దృష్టి పెట్టిన నేతలు దాదాపు పది లక్షల మంది జనాభాను సమీకరించాలని ప్లాన్ చేస్తున్నారు.

**బహిరంగ సభతో సత్తా చాటాలనే ప్లాన్..**

ఈ రజతోత్సవ సభతో పార్టీ సత్తా చాటాలని ప్లాన్ చేస్తున్న గులాబీ నేతలు రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఈ సభకు జన సేకరణతో పాటు సభకు వచ్చే వారికి అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కల్పించడానికి సిద్ధమవుతున్నారు. చింతలపల్లి, దామెర శివారులోని స్థలాన్ని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే అక్కడ కొంతమంది రైతులతో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా తీసుకున్నారు.

**ట్రాఫిక్ ప్రాబ్లమ్ లేకుండా రూట్ మ్యాప్ , ఏర్పాట్లు..**

సభకు తరలి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య చోటు చేసుకోకుండా రూట్ మ్యాప్ ను సైతం సిద్ధం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు 40 నుంచి 50 వేల వరకు వస్తాయని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడం పైన ఫోకస్ చేశారు. ఎక్కడికక్కడ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సభను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సభకు వచ్చే జనాల కోసం పదిలక్షల వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని నిర్ణయించారు.

## చైనాలో ప్రకంపనలు..

### ఆస్పత్రిలో చిన్నారులను కాపాడిన సిబ్బంది

చైనా : మయన్మార్ భూకంపం ప్రభావం పొరుగు దేశాలైన థాయిలాండ్, చైనా, భారత్, వియత్నాం, బంగ్లాదేశ్లపైనా పడింది. కాగా చైనాలోని యునాన్ ప్రావిన్స్లోని ఓ పిల్లల ఆస్పత్రిలో ఒక్కసారిగా భారీ ప్రకంపనలు వచ్చాయి. ఆ సమయంలో నవజాత శిశువుల వార్డులో ఆరుగురు చిన్నారులు ఉన్నారు. ప్రకంపనలు తీవ్రం అవుతున్నా.. సిబ్బంది అక్కడి నుంచి భయంతో పారిపోకుండా శిశువులను కాపాడడానికి ప్రయత్నించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ప్రకంపనల తీవ్రతతో ఆ వార్డులోని బేబీ బెడ్లు చెల్లాచెదురయ్యాయి. అక్కడే ఉన్న సిబ్బందిలో ఒకరు నేలపై కూర్చుని ఒక చేత్తో శిశువును ఎత్తుకుని.. మరో చేత్తో ఇతర బెడ్లనుంచి చిన్నారులు పడిపోకుండా జాగ్రత్తపడ్డారు. అదే సమయంలో మరో నర్స్.. అటు ఇటు కదులుతున్న బేబీ బెడ్లను పట్టుకుని ఉండిపోయారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి చిన్నారులను కాపాడడానికి వారు చేసిన ప్రయత్నంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# దైవదర్శనానికి వెళ్లిన యువతిపై సామూహిక అత్యాచారం

**పోలీసుల అదుపులో ఆరుగురు నిందితులు**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలంలో ఈ దారుణం చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే.. మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ఓ యువతి తన బంధువుతో కలిసి ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకోవడానికి శనివారం సాయంత్రం వచ్చింది. స్వామివారిని దర్శించుకున్న అనంతరం రాత్రి ఆలయం ప్రాంగణంలోనే నిద్ర చేయాలనుకున్నారు. ఈ క్రమంలో యువతి కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి వెళ్ళింది. ఆమె వెంట బంధువు కూడా వెళ్లారు. అక్కడే ఉన్న 8 మంది యువకులు యువతి వెంట వచ్చిన బంధువుపై దాడి చేశారు. అనంతరం అతడి కాళ్లు, చేతులు కట్టేశారు. అనంతరం యువతిని గుట్ట ప్రాంతంలో నిర్మానుష్య చోటుకు తీసుకువెళ్లి యువకులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఉరుకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. నిందితులను ఊర్కొండ పేటకు చెందిన 8 మందిగా గుర్తించారు. యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిలో ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. మరో ఇద్దరి జాడ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



## హైదరాబాద్‌లో వ్యాన్ గార్డ్ గ్లోబల్ కేపబులిటీ సెంటర్

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ప్రపంచ ప్రముఖ కంపెనీలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్లకు కేంద్రంగా మారుతోంది. తాజాగా వ్యాన్ గార్డ్ సంస్థ కూడా తమ కేపబులిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో పెట్టేందుకు సిద్దమవుతోంది. ఇప్పటి వరకూ వ్యాన్‌గార్డ్ సంస్థకు మన దేశంలో ఆఫీసు లేదు. తొలి సారిగా హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు కంపెనీ ప్రతినిధి బృందం సీఎం రేవంత్ రెడ్డిని కలిసింది. ఈ జీసీసీ సెంటర్ వల్ల రెండున్నర వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. తెలంగాణ ప్రభుత్వ సానుకూల పాలసీల వల్ల హైదరాబాద్‌ను ఎంచుకున్నామని వ్యాన్ గార్డ్ సీఈవో తెలిపారు. వ్యాన్‌గార్డ్ పెట్టుబడి నిర్వహణ సంస్థ 1975లో జాన్ బోగల్ ఈ సంస్థను ప్రారభించారు. వ్యాన్‌గార్డ్ ఇండెక్స్ ఫండ్స్‌ను సృష్టించడంలో మంచి పేరు తెచ్చుకుంది. ఇన్వెస్ట్‌మెంట్ ఫీల్డ్ ఇండెక్స్ ఫండ్ ఓ గేమ్ ఛేంజర్ గా మారింది ఈ కంపెనీ వల్లనే. వ్యాన్‌గార్డ్ వి దీర్ఘకాలిక, తక్కువ ఖర్చు పెట్టుబడి విధానంపై ఎక్కువగా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. హైదరాబాద్ లో ఇప్పటికే మెక్ డొనాల్డ్ గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం ద్వారా ప్రారంభంలో 2,000 మందికి ఉద్యోగ అవకాశాలు లబించనున్నాయి. ప్రపంచవ్యాప్త ఫార్మా దిగ్గజాల్లో ఒకటిగా ఉన్న హెచ్.సి.ఏ హెల్త్‌కేర్ కంపెనీ హైదరాబాద్‌లో తన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను విస్తరించడానికి ప్రణాళికలు చేస్తోంది. మరో అమెరికా దిగ్గజ కంపెనీ ఆమ్‌జెన్ హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేసింది. ఇటీవలే సీఎం రేవంత్ ప్రారంభించారు. హైదరాబాద్ జీవశాస్త్రాల రంగంలో గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ఒక ముఖ్య కేంద్రంగా మారుతోంది. ఈ ట్రెండ్ ఇలా కొనసాగితే .. గ్లోబల్ మల్టీనేషనల్ కంపెనీలకు హైదరాబాద్ వేదికగా మారే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



వరంగల్ జిల్లా (నర్సంపేట)జై భీమ్ న్యూస్

నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదలతో కలిసి ప్రారంభించడ మైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకాన్ని ప్రారంభించడం వలన కేవలం నియోజక వర్గంలో నెలకు దాదాపు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా అరులైన నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందనీ జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి,ఆర్డీవో ఉమారాణి,నర్సంపేట తహసిల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కుండీ ప్రక్కన ఉన్న వృద్ధున్ని చేరదీసిన లార్డు ఆశ్రమ నిర్వాహకులు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఎల్కతుర్తి గ్రామం హుస్నాబాద్ రోడ్డు ప్రక్కన ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ దారుణ పరిస్థితుల్లో చాలా కాలంగా చెత్త కుండీ ప్రక్కన తలదాచుకుంటూ, దారిన పోయేవాళ్లు ఏదన్నా ఇస్తే తింటూ అచేతన స్థితిలో ఉన్న వృద్ధున్ని గుర్తించి అతని దీన పరిస్థితిని చూసి చలించి పోయిన స్థానికులు హైస్సేన్, యాకుబి జానులు లార్డు నిరాశ్రాయుల ఆశ్రమానికి సమాచారం అందించారు. వెంటనే స్పదించిన ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ నారగాని నరేశ్ గౌడ్ సోమవారం ఉదయం ఎల్కతుర్తికి వెళ్లి రోడ్డు పక్కన దుర్గంధం వాసనలో ఉన్న వృద్ధున్ని చేరదీసి హన్మకొండలోని పలువెల్పుల రోడ్డులో లార్డు స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న నిరాశ్రాయుల ఆశ్రమానికి తరలించి ఆశ్రయం కల్పించడం జరిగినది. వృద్ధుని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా ఒక పేరు మాత్రమే లక్ష్మయ్య అని, మిగతా వివరాలు ఏమి తెలియడం లేదు. నగరంలో ఎక్కడైనా అనాధలు, మతి స్థిమితం లేని వ్యక్తులు, వృద్దులు కనిపిస్తే 7396507272 నెంబర్ కు సమాచారం అందించగలరని డా. నారగాని నరేశ్ గౌడ్ నిర్వాహకులు లార్డు నిరాశ్రాయుల ఆశ్రమం హన్మకొండ తెలిపారు.




## హెచ్.సి.యు. విద్యార్థులపై అక్రమ లాఠీఛార్జీ అరెస్టులను ఖండించండి

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు**




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం కు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం భూముల వేలాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం హెచ్.సీ.యు క్యాంపస్ లోకి అక్రమంగా ప్రవేశించిన జేసీబీలను అడ్డుకొని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం ,పోలీసులు లాఠీఛార్జీ కి పాల్పడటమే కాకుండా, హాస్టల్స్ లోకి చొరబడి అక్రమంగా అరెస్టులు చేయడం హేయమైన చర్య అని, అరెస్ట్ చేసిన పి.డి.ఎస్.యు. హెచ్.సి.యు. అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి భీమ్ సేన్ లతో పాటు ,వివిధ విద్యార్థి సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యు. ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం వరంగల్ గ్రేటర్ అధ్యక్షులు వినయ్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీ భూములను పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అప్పగించాలనే దుర్మార్గ పూరిత చర్యలకు పాల్పడుతున్నది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను, ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములను కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీల ఉనికి ప్రమాదకరంగా మారునుంది. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితులను గ్రహించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో పరిశోధనలకు,ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు, యూనివర్సిటీ ఉనికికి ప్రమాదకరమని భావించి న్యాయబద్ధంగా, శాంతియుతంగా భూముల రక్షణ కోసం గత వారం రోజులుగా పోరాటాలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి, లాఠీ చార్జ్ కు పాల్పడుటమే కాకుండా, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టులను పి.డి.యస్.యు. తీవ్రంగా ఖండిస్తుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం, ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు స్పందించాలని కోరుతున్నాము. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేసే ఆలోచనలను ఉపసంహరించుకోవాలని, లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వారంలోపు మూతపడనున్న గాజాలో బేకరీలు

గాజా స్ట్రిప్ : ఇజ్రాయిల్ ఆహారం, పంపిణీని అడ్డుకోవడంతో గాజాలో బేకరీలు వారంలోపు మూతపడే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి (యుఎన్) ఆదివారం పేర్కొంది. బేకరీల్లో పిండి మంగళవారం వరకు రోజుకు 8,00,000 మందికి బ్రెడ్ ఉత్పత్తి చేయడానికి సరిపోతుందని ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) హెచ్చరించింది. మొత్తంగా ఆహార సరఫరా గరిష్టంగా రెండువారాల వరకు ఉంటుందని తెలిపింది. చివరి ప్రయత్నంగా 4,15,000 మందికి బలవర్థకమైన పోషక బిస్కెట్లు అత్యవసర నిల్వలను కలిగి ఉందని తెలిపింది.గాజాలో ఆహార పంపిణీని సంస్థలు సగానికి తగ్గించాయని, మార్కెట్లలో చాలా కూరగాయలు ఖాళీ అయ్యాయని తెలిపింది. ఇజ్రాయిల్ బాంబు దాడులతో సహాయసిబ్బంది వీధుల్లోకి వెళ్లలేకపోతున్నారని వెల్లడించింది.గత నాలుగు వారాలుగా, ఇజ్రాయిల్ గాజా స్ట్రిప్‌ఓని రెండు మిలియన్లకుపైగా పాలస్తీనియన్లకు ఆహారం, ఇంధనం, మందులు ఇతర సామగ్రిని నిలిపివేసింది. హమాస్‌కు వ్యతిరేకంగా 17 నెలలుగా చేస్తున్న దాడిలో ఇది అతిపెద్ద దిగ్బంధం, ముగిసే సూచనలు లేవని విశ్లేషకులు పేర్కొంటున్నారు.తీవ్రమైన ఆకలి, పోషకారలోపం పెరిగే అవకాశం ఉందని సహాయ సిబ్బంది హెచ్చరించింది. సహాయ చర్యలను పునరుద్ధరించబడకపోతే ఆహారం అయిపోతుందని పేర్కొంది. ఇజ్రాయిల్ గాజాలో స్థానిక ఆహార ఉత్పత్తిని నాశనం చేసిందని తెలిపింది. తాము పూర్తిగా సాయంపైనే ఆధారపడి ఉన్నామని ముగ్గురు పిల్లల తల్లి షోరూఖ్ షమ్లఖ్ పేర్కొన్నారు. ఉత్తర గాజాలోని జబాలియాలోని యుఎన్ పంపిణీ కేంద్రం నుండి తన కుటుంబానికి నెలవారీ సాయం సేకరిస్తామని అన్నారు. ఇవి మూసివేస్తే.. తమకు ఆహారం ఎవరు అందిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.

## హనుమకొండలో హిమోఫిలియా ఉచిత రక్త పరీక్ష శిబిరం విజయవంతం

**హిమోఫిలియా సొసైటీ**




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో హనుమకొండలోని రెడ్ క్రాస్ హాల్‌లో ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం హిమోఫిలియా రోగుల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి, వారికి అవసరమైన వైద్య సహాయం అందించడానికి ప్రాధాన్యతను ఇచ్చింది. ఈ శిబిరంలో సుమారు 35 మంది హిమోఫిలియా రోగులకు ఫ్యాక్టర్ అస్సే, ఇన్హిబిటర్ స్క్రీనింగ్ వంటి అత్యవసర పరీక్షలు నిర్వహించబడ్డాయి. ప్రతి రోగికి సుమారు రూ.5000 విలువైన ఈ పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా, ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, సరైన వైద్య సూచనలు అందించేందుకు అవకాశమిచ్చారు. వైద్య సేవల్లో నూతన దృక్పథం ఈ కార్యక్రమంలో వైద్య నిపుణుల ముఖ్య పాత్ర ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. ఎంజిఎం హాస్పిటల్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వైద్య గౌతం, రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి వంటి ప్రముఖ వైద్య నిపుణులు శిబిరానికి హాజరై, రోగులకు సముచిత వైద్య సూచనలు అందించారు. వారి సలహాలు, మార్గదర్శకాలు హిమోఫిలియా బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు దోహదపడ్డాయి. సమగ్ర వైద్య సహాయానికి ముందడుగు ఈ శిబిరం ద్వారా రోగుల్లో ఏ ఫ్యాక్టర్లు లోపంగా ఉన్నాయో నిర్ధారించడంతో పాటు, చికిత్సలో ప్రతికూల ప్రభావాలను ముందుగానే గుర్తించగలిగారు. తద్వారా, వారికి అవసరమైన చికిత్సా ప్రణాళికలను రూపొందించేందుకు వీలు కలిగింది. వైద్య బృందం, వాలంటీర్లు, రెడ్ క్రాస్ సభ్యులు ఐక్యంగా పనిచేసి, ప్రతి రోగికి అవసరమైన సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించారు.

**సహకారమే మార్గదర్శి..**

హిమోఫిలియా సొసైటీ వరంగల్ చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య సేవలను సమాజంలో అందుబాటులోకి తేవడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమైనది. ఈ ఉచిత శిబిరం కేవలం రక్త పరీక్షలకే పరిమితం కాకుండా, వైద్య అవగాహన పెంపొందించడంలో, సహకారాన్ని మరింత బలపర్చుడంలో కీలక పాత్ర పోషించింది," అని అన్నారు. ఆరోగ్య సంరక్షణలో నూతన ప్రమాణం ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ఆరోగ్య సేవల ప్రాముఖ్యతను చాటిచెప్పే ఓ ప్రతిభాత్మక కార్యక్రమంగా నిలిచింది. హిమోఫిలియా రోగులకు సమగ్ర వైద్య సహాయం అందించడంలో, వారి జీవితాలను మెరుగుపరచడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు. ముఖ్యంగా ఆర్థిక పరిమితులు ఉన్న రోగులకు, సమాన వైద్య అవకాశాలు కల్పించడంలో ఈ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమి వేలాన్ని వ్యతిరేకిస్తూ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం

**హెచ్ సి యు విద్యార్థులపై లారి చార్జి అక్రమ అరెస్టులు చేసి కేసులు మోపడం అ ప్రజాస్వామీకం**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్




పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ భారతదేశం గర్వించే విధంగా ఎంతోమంది మేధావులను అందించినట్టు వంటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని అమ్మకానికి వేలం వెయ్యడం అంటే యూనివర్సిటీల పతనాన్ని కోరుకున్నట్టే అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా వేలం వేస్తుంటే భూములను రక్షించుకోవడానికి హెచ్ సి యు విద్యార్థులు శాంతియుతంగా పోరాటం చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ పోలీస్ బలగాలతో అమ్మాయిలని కూడ చూడకుండా వారిపై లాఠీ చార్జీలు చేస్తూ ఇష్టమున్నట్టు వ్యవహరిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ఏడో గ్యారంటీ కింద ఇచ్చిన ప్రజాస్వామ్యం హామీ సిగ్గుపడే విధంగా ఉందని, విద్యార్థులను అక్రమ అరెస్టు చేసి వారిపై కేసు మోపుతున్నారని అన్నారు. యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనను తక్షణమే విరమించుకొని అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేసి వారిపై మోపిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు దశలవారీగా ఉద్యమాలను చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు రాజేష్, అనిల్, పవన్,సాయి, రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పదోన్నతుల్లో ఊహించని మోసం



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Social Welfare Department – Public Services – Representation of Scheduled Castes and Scheduled Tribes categories in the State and Sub-ordinate Services – Policy of providing Rule of Reservation in promotions in favour of Scheduled Castes and Scheduled Tribes – Orders – Issued.

SOCIAL WELFARE (SW.ROR1) DEPARTMENT

G.O.Ms.No.2 Dated: 9th January,2004.

Read the following:-

1 G.O.Ms.No.5, Social Welfare (ROR1) Department, Dated: 14.2.2003.
2 G.O.Ms.No.21, Social Welfare (ROR1) Department, Dated:18.3.2003.
3 G.O.Ms.No.123, General Administration (Ser.D) Department, Dated: 19.4.2003.

-ooOoo-

ORDER:

In the G.O. 1st read above, the State Government have ordered for implementation of rule of reservation in promotion to ensure adequate representation of Scheduled Castes and Scheduled Tribes, to the extent of 15% and 6% respectively in all categories of posts in all Departments, with effect from 14.2.2003. In the G.O. 2nd read above necessary guidelines have been issued and in the G.O. 3rd read above, the Andhra Pradesh State and Sub-ordinate Service Rules have been amended to give effect to the policy of Rule of reservation in promotions in respect of Scheduled Castes and Scheduled Tribes.

2 The Government received representations asking for clarifications on certain issues pertaining to the policy of reservation in promotions to the Scheduled Castes and Scheduled Tribes. The Government have considered the representations and accordingly issue the following comprehensive orders:

3. Reservation in promotions shall be implemented in favour of Scheduled Castes and Scheduled Tribes, in all categories of posts in all State Government Departments, if they are not adequately represented to the extent of 15% and 6% respectively. The crucial date for implementing the rule of reservation in promotions shall be 14.2.2003, i.e., date of issue of G.O. 1st read above.

4. **Computation of adequacy of representation**: For the purpose of computing adequacy of representation of Scheduled Castes (15%) and Scheduled Tribes (6%) in various categories, the following procedure shall be followed.

(a) The persons belonging to Scheduled Castes and Scheduled Tribes who have been promoted on the basis of seniority cum merit, i.e., without applying the rule of reservation should also be counted for judging the adequacy or otherwise of Scheduled Caste / Scheduled Tribe representation.

(b) The adequacy or otherwise representation should be counted in respect of each category of posts but not for the Department as a whole.

(c) If in respect of any category, if adequate representation already exists as on 14.2.2003 or is attained at a later date, the rule of reservation in promotion in favour of Scheduled Castes /Scheduled Tribes shall not be applied further.

(d) For the purpose of computing the adequacy in respect of Scheduled Castes (i.e.,15%), ABCD categorization will not be observed and the adequacy will be with reference to total number of employees irrespective of their ABCD categorisation.

5. Crucial date for determining the adequacy: 1st September shall be reckoned as crucial date to determine the adequacy of representation in each category of posts for Scheduled Castes & Scheduled Tribes. While arriving at the number of vacancies to be filled based on rule of reservation in promotions in respect of Scheduled Castes and Scheduled Tribes categories, to achieve adequacy of representation, the fraction shall be ignored.

6. Reservation in promotion in favour of Scheduled Castes and Scheduled Tribes, shall be implemented in promotions to all the categories of posts, in all services whose total Cadre Strength is more than five.

7. **Roster Points** : The reservation in promotions in respect of Scheduled Castes and Scheduled Tribes shall also include the gender based reservation. In respect of Scheduled Castes the reservation shall be sub-category based. The existing 100 point roster already prescribed in Rule 22 of Andhra Pradesh State and Sub-ordinate Service Rules for direct recruitment shall be followed for implementing the Rule of Reservation for promotion for Scheduled Castes and Scheduled Tribes. However in so far as providing reservation for Scheduled Castes based on sub-categorisation, the roster followed for direct recruitment shall be followed. The roster for promotion is at annexure.

**Note** : Once the adequacy is achieved to the required percentage of 15% in respect of Scheduled Castes and 6% in respect of Scheduled Tribes, in a category, the application of the rule of reservation in promotions shall be stopped and the promotions shall be effected based on merit cum seniority. The candidates so promoted shall be fitted into the same roster, without earmarking the reserved roster points. If on 1st September of any panel year, the representation of Scheduled Castes / Scheduled Tribes is inadequate, the reservation in promotions shall be resumed. The roster point shall start from next point of the candidate figuring in the previous panel prepared and given effect to. For example as on 1st September of a panel year, there are 20 posts in a particular category and there are 2 SC candidates in position. Therefore as on 1st September of a panel year, the adequacy of SC representation is short by one candidate. The vacancies for the panel year are estimated as 10. If the roster starts from 1, then the 2nd roster point has to be filled up with SC-A candidate or with any other SC candidate as per the procedure stipulated. After inclusion of the said candidate there shall be adequacy of representation and there is no need to follow the SC roster. The other candidates shall have to be promoted, including the SC candidates if they are figuring in the general seniority list, based on merit cum general seniority. They shall be shown at the continuous roster points. The 7th roster point of SC shall be filled up with the candidate based on merit cum seniority. The roster points from 1 to 10 shall have to be filled up in such manner. In the next panel year, if it is found that there is adequacy of SC representation, then the promotions shall be effected based on general seniority and merit. If there is inadequacy of representation, SC candidates shall be promoted based on roster. The roster point for that panel year shall start from 11 and the next SC roster point is available at 16 and the same shall be filled up with SC candidate.

8. **Eligibility of Candidates**: Reservation in promotion in favour of Scheduled Castes and Scheduled Tribes shall be applicable to those candidates who are fully qualified and eligible to hold the posts as per the existing Rules and guidelines. If no qualified and eligible candidate available the vacancy shall be carried forward.

9. **Zone of consideration**: The zone of consideration as laid down in Rule 6 of A.P.State and Sub-ordinate Service Rules, in respect of Scheduled Castes and Scheduled Tribes categories shall not be applicable to fill up the roster points meant for SC and ST categories.

10. The panels for the year 2002-2003, which were prepared prior to 14.2.2003 and operated totally or partially, shall continue without any changes and they shall not be reopened. The panels for the year 2002-2003, which were prepared and are not operated as on 14.2.2003 shall have to be reviewed to implement the rule of reservation in promotion to Scheduled Caste and Scheduled Tribe categories.

11. **Non-availability of eligible candidates**: If eligible candidates for promotion are not available for promotion as per the roster point specified, it shall be filled in by including the next candidate belonging to the next group of Scheduled Caste.

**Note**: If an eligible candidate for promotion is not available from Scheduled Caste-A, the roster point may be filled up by a candidate of Scheduled Caste-B, and so on and so forth. In case of women candidates also, the same process shall be followed viz., if an eligible Scheduled Caste-A (Woman) is not available, the roster point may be filled up by Scheduled Caste-B (Woman) candidate and so on and so forth.

**12. Conversion of roster point of Women:** In case there are no qualified women candidates available, the following procedure shall be followed.

(a) If no eligible women candidate is available to fill up the roster point earmarked for Schedule Caste (Woman), the vacancy shall be filled up with male candidate. However while filling the said vacancy, the roster point shall be filled up with the same group of Scheduled Caste male candidate as that of Scheduled Caste (Woman), to which it was originally earmarked. If no male candidate is available then the same shall be filled up with other Scheduled Castes candidates following in the same order.

**Note**: In the case of roster points fixed for Scheduled Caste (woman), if Scheduled Caste-A (Woman) is not available, the vacancy may be filled up by a Scheduled Caste-B(woman) and so on. If Scheduled Caste (A,B,C,D) woman candidate is not available, the vacancy may be filled up by Scheduled Caste (A,B,C,D) Male candidate in that order. If the roster point is earmarked for Scheduled Caste-B woman candidate and no Scheduled Caste woman candidate is available, the roster point shall be filled up with male candidate belonging to Scheduled Caste-B category. If no Scheduled Caste-B male candidate is available, the roster point shall be filled up with Scheduled Caste-C male candidate and so on and so forth.

(b) In respect of Schedule Tribes, if Scheduled Tribe (Woman) candidate is not available, for promotion to fill in the roster point earmarked for Scheduled Tribe (Woman), the vacancy shall be filled up by a Scheduled Tribe Male candidate.

13. **Carry forward vacancies**: Regarding carry forward of vacancies, if no qualified candidates are available, the following procedure shall be followed.

In case qualified Scheduled Caste/Scheduled Tribe candidates are not available for a particular panel year the vacancy shall be carried forward to the subsequent year. In the second year if Scheduled Caste/ Scheduled Tribe candidates are not available, the vacancies or points meant for Scheduled Caste/Scheduled Tribe candidates may be filled up by candidates from the feeder category based on merit and seniority. The number of such vacancies meant for Scheduled Caste and Scheduled Tribe should be carried forward and filled up first in the immediate subsequent year with Scheduled Caste/Scheduled Tribe candidates.

14. Special representation (reservation) in promotion in favour of Scheduled Caste and Scheduled Tribe shall also apply to all Educational Institutions, Panchayat Raj Institutions, Municipalities, Corporations, Boards, Authorities, Grandhalaya Samsthas and Market Committees and other establishments, where in the policy of reservation for Scheduled Castes and Scheduled Tribes in direct recruitment is being followed.

15. Appropriate amendment to Rule 22 and 22-A of Andhra Pradesh State and Sub-ordinate Service Rule shall be issued separately.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

MOHAN KANDA
CHIEF SECRETARY TO GOVERNMENT.

To
All Departments of Secretariat, A.P., Hyderabad.
All Heads of Departments.
All District Collectors.
The Secretary, A.P.Public Service Commission, A.P., Hyderabad.
The Registrar, A.P.High Court, Hyderabad.
The Registrar, Andhra Pradesh Administrative Tribunal, A.P., Hyderabad.
All Registrars of all Universities in the State.
All Managing Directors of Public Sector Undertakings in A.P.
The Commissioner of Printing and Stationery, A.P., Hyderabad (with a request to print and furnish 400 copies)

**ఎస్సీ ఉద్యోగుల్లో పదోన్నతుల్లో గందరగోళం**
**జీవో నెంబర్ 2 పారా నెంబర్ "డి " పదోన్నతుల్లో పరిపూర్ణత లోపం కనిపిస్తుంది**
**షెడ్యూల్ క్యాస్ట్ ఉద్యోగులకు 15శాతం రిజర్వేషన్ వర్గీకరణకు క్యాటగిరి రూపంలో అనువదించాలి**
**15శాతం కలిపి పదోన్నతులు ఇస్తామంటే ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్స్ హక్కులు ఎటు పోవాలి**
**జీవో 2 సవరణకు ఎస్సీ ఉద్యోగుల డిమాండ్ : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలుపరచిన కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ నియమాలను చట్టబద్ధతకు తీసుకువచ్చే క్రమంలో జీవో నెంబర్ 2 ఎస్సీ ఉద్యోగుల పాలిట శాపంగా మారనుందా!. ఉద్యోగుల పదోన్నతుల్లో 15శాతం రిజర్వేషన్ అమలుపరుస్తామని జీవోలో పేర్కొనగా ఏబిసిడి వర్గీకరణ ఎందుకు చేసినట్లు అని షెడ్యూల్ క్యాస్ట్ ఉద్యోగుల్లో బలమైన గుబులు మొదలైంది. ఏ కేటగిరికి చెందిన ఐదు శాతం బి కేటగిరికి చెందిన తొమ్మిది శాతం సి కేటగిరికి చెందిన ఒక శాతం రిజర్వేషన్ ఫలాలను ఆయా రిజర్వేషన్ జాబితాలో ఉన్న ఉద్యోగుల శాతం ఆధారంగా పదోన్నతులు కల్పించినట్లయితే ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ అమలుకు న్యాయం చేసిన వారు అవుతారు గానీ సంపూర్ణంగా 15శాతం రిజర్వేషన్ అందరూ ఉద్యోగులకు కల్పిస్తామంటే ఇదెక్కడి న్యాయంమో అర్థం కాలేకుండా పోతుంది. ఎక్సైజ్ శాఖలో షెడ్యూల్ క్యాస్ట్ ఉద్యోగుల పదోన్నతి కోసం తీసిన జీవోలో స్పష్టత లోపించిందని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అదే తరీఖ అన్ని శాఖలలో ఎస్సీ ఉద్యోగులకు అన్యాయం జరిగినట్లయితే రిజర్వేషన్ చట్టబద్ధత రూపకల్పన జరిగినప్పటికిని ఎస్సీ వర్గీయులకు తీవ్ర అన్యాయం జరిగినట్లే. ప్రారంభం నుండి చట్టబద్ధత కోసం న్యాయం చేస్తామని ప్రమాణం చేసి అసెంబ్లీలో దానిని ఆమోదపరిచి ఆమోదయోగ్యమైనటువంటి వర్గీకరణ బిల్లును గవర్నర్ చట్టబద్ధత కోసం సిఫారసు చేయబడగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో 15 శాతం వర్గీకరణ రిజర్వేషన్ అమలు ఏబిసిడి కేటగిరీస్ గా విభజించి ఆయా కేటగిరిస్లలో ఉన్న ఉద్యోగుల శాతానికి రిజర్వేషన్ కల్పించి ఉద్యోగుల హక్కులకు సమానంగా న్యాయం చేయాలని ఎస్సీ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాయి. లేదంటే ప్రభుత్వం లోపాయకర రాజకీయాలకు పాల్పడుతూ మరొకసారి ఎస్సీ వర్గీయులు చిచ్చుపెట్టే అవకాశం ఉన్నట్లుగా ఉద్యోగులందరూ భావించాల్సి వస్తుంది. సమస్య జటిలం కాకముందుకే ప్రభుత్వం వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలను కేటగిరీల రూపంలో విభజించి ఉద్యోగుల శాతాన్ని బట్టి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఏబిసిడి కేటగిరి ఉద్యోగులు వేడుకుంటున్నారు. ప్రభుత్వ పెద్దలు తక్షణమే జీవో నెంబర్ రెండు తో పాటు అన్ని ప్రభుత్వ శాఖలకు రిజర్వేషన్ ఫలాలను కేటగిరీల రూపంలో అందించబడే విధంగా చర్యలు చేపట్టాలని ఉద్యోగ సంఘాలు కోరుకుంటున్నారు.



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# వ్యక్తిని చంపారు..వ్యక్తిత్వాన్ని చంపుతున్నారు

మొదటి పేజీ తరువాయి

జంతువుల కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఒక వ్యక్తిని ఇంత కిరాతకంగా చంపి దానిని కప్పిపుచ్చుకోవడం కోసం ఆయన వ్యక్తిత్వాన్ని కూడా చంపుతుండడం దేశ చరిత్రలో మొదటిసారిగా చూడవలసి వస్తుందన్నారు. ప్రధాన చానళ్లు కూడా పనిగట్టుకొని చంపబడిన పాస్టర్ పై విషం గక్కుతున్నారంటే మానవ మానవత్వం,మానవసంస్కృతి ఏ స్థాయికి దిగజారుతూ పడిపోతుందో అర్థం చేసుకోవాలన్నారు. మంచి చేయాలనే తలంపు మనసులో లేనప్పుడు మనుషులను నమ్మించడం మూర?త్వం లాంటిదేనన్నారు. కేసులో ప్రధానమైన అంశాలను ఏ ఒక్క ఛానల్ కూడా ప్రస్తావించ లేకపోవడం అలాంటి ఛానళ్లది పత్రికలది దిగజారుడుతనం కాదా అంటూ సమాజం ముందు సిగ్గుతో తలదించుకునేలా చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో మొట్టమొదటిసారిగా చూస్తున్నది మీరు.... మీరు... తన్నుకు చావండి మేము ఆనందిస్తాం అన్నట్లుగా పరిపాలన కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలు ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా ఉన్నాయన్నారు. సీఎం చంద్రబాబు 50 సంవత్సరాల రాజకీయ అనుభవం ఇదేనా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఇదే సంఘటన రాజకీయ నాయకుల్లో జరిగినట్లయితే ఇంతటి అలసత్వాన్ని ప్రదర్శించేవారని దయపట్టారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల లాంటి పరిజ్ఞానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ నాయకుల్లోగాని , అధికారులలో గాని ఏ ఒక్కరికి కూడా లేదన్నారు. ప్రధానంగా సోషల్ మీడియాలో బూతు పదజాలంతో అసభ్యకరమైన కామెంట్స్ ను పోస్ట్ చేస్తున్న స్త్రీ ,పురుష సమ్మేళనానికి భారతదేశ సంస్కృతి నేర్పింది ఇదేనా....అంటూ ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న గడ్డు పరిస్థితులను పసిగట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగనన్న పాస్టర్ కుటుంబానికి అండగా నిలవడం కాస్తంత ఊరట లభిస్తుందన్నారు. వక్రబుద్ధిని ప్రదర్శించడమే మానవ జన్మ ఐతే ముమ్మాటికి అది పుట్టుక లోపమేనన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ఛానళ్లను ఉన్నత న్యాయస్థానం,అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా వీక్షిస్తుందన్న సంగతిని మర్చిపోయి అసత్య ప్రచారాలను ఆకాశానికి చేరేలా దుర్మార్గాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.నిజాలను నిర్భయంగా రాయాల్సిన జర్నలిజం అబద్ధాన్ని సమాజానికి చేరవేయడంలో ఆకాశమంత నీతిని ప్రదర్శిస్తున్నారయని తీవ్రంగా మండిపడ్డారు. గమ్మతైన విషయం ఏమిటంటే మహిళలు కూడా క్రూరంగా ప్రదర్శిస్తుండడం చూస్తున్నామన్నారు. ఐజి అశోక్ కుమార్ స్థాయిలాంటి అధికారి మూడు కోణాలలో దర్యాప్తును కొనసాగిస్తున్నామని పత్రిక సమూహంగా తెలియజేసినప్పటికీ కేసులో మూలాధారమైన అంశాలను ఒక్క టీవీ,పత్రిక కూడా ప్రచారం చేయలేకపోతున్నాయన్నారు. పైగా ఐజి స్పష్టంగా విచారించిన అంశాలను సోషల్ మీడియాలో వ్యతిరేకంగా వక్రీకరించుకుంటూ సమాజాన్ని తప్పుతో పట్టిస్తూ అల్పానందం పొందుతున్నారన్నారు. ఇదంతా తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందా ఏమో గాని మనస్తత్వం సంపుకొని బతకడం కూడా ఒక బతుకేనా అంటూ చివరకు మానవజన్మను చూసి జంతువులు కూడా సిగ్గుతో తలదించుకుంటున్నాయన్నారు.

**పాస్టర్ "హత్య" కుట్రలో హస్తాలెవరివి..**

పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆంధ్ర రాష్ట్రం కడప జిల్లా ప్రాంతానికి చెందిన వారైనప్పటికిని హైదరాబాదులో స్థిరపడి దైవ సేవకునిగా జీవిస్తున్నారు. పాస్టర్ హత్య కేసులో ప్రభుత్వం హస్తం ఉన్నట్లుగా క్రైస్తవ సమాజం బలంగా విశ్వసిస్తుందన్నారు. ప్రజల్ని కాపాడాల్సిన వారే పాస్టర్లను హతమరుస్తున్నారంటే నేటి ప్రభుత్వాలపై ప్రజలకు ఏమాత్రం నమ్మకం లేకుండా పోతుందన్నారు. పాస్టర్ సెల్ ఫోన్ ఎవరి దగ్గర ఉంది. దానికి సంబంధించిన పూర్తి ఆధారాలను పోలీస్ అధికారులు బయట పెట్టకముందే టిడిపి, పార్టీకి చెందిన సోషల్ మీడియా, జనసేన పార్టీకి చెందిన సోషల్ మీడియా, ఎందుకు బయట పెడుతుందని తీవ్రంగా మండిపడ్డారు. పైగా కేసును విచారిస్తున్న అధికారులను తీవ్రంగా ఒత్తిడికి లోనయ్యేలా చేసి కేసును పూర్తిగా యాక్సిడెంట్ కేసుగా చిత్రీకరించే భాగంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అత్యంత ,అద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శిస్తుందని దానికి కారణంగా కూటమి ముఖ్య నేతల మౌనమే ప్రధానమన్నారు. పోస్టుమార్టం నివేదికను మార్చమని ఇటు కూటమి నాయకులు అటు పోలీస్ అధికారులు వైద్య సిబ్బందిపై ఒత్తిడి తీసుకురావడం లేదని సొంత మనస్సాక్షిపై కుటుంబ సభ్యుల మీద ప్రమాణం చేసి చెప్పాలన్నారు. మూడు సీసీ కెమెరాలు మధ్యలో కొనసాగించిన పోస్టుమార్టం నివేదిక రక్షణ లేకపోతే ప్రభుత్వం దేనికొరకు పనిచేస్తుందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. మీరు ఎన్ని కుట్రలు పన్నిన హత్య జరిగిన సంఘటన ప్రాంతంలో లభించిన దాడి ఆధారాలే ప్రపంచాన్ని నివ్వెరపోయేలా చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు ప్రజల్ని ఎంత రెచ్చగొడితే కేసుపై అన్ని నిజాయితీ కోణాలు వెలుగులోనికి వస్తున్నాయన్నారు. చివరగా చనిపోయిన పాస్టర్ ను మద్యం షాపులలో మద్యం కొనుగోలు చేస్తున్నట్లు చిత్రీకరిస్తున్నారు అంటే మానవజన్మలో ఇలాంటి రకాల మనుషులు కూడా ఉంటారని భావన కలుగుతుందన్నారు. విచారణ అధికారులలరా మీకు దమ్ముంటే పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రయాణం చేసిన ప్రతి గంట చొప్పున టవర్ లోకేషన్ ఆధారాలను బయటపెడుతూ ఆయా టవర్ లోకేషన్ ఆధారాలలో తనతో కలిసి ఇతర మొబైల్స్ నెంబర్ సంబంధించిన టవర్ లోకేషన్ ఆధారాలను ప్రజలకు తెలుపండని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ప్రజలకు ఎలాగూ విశ్వాసం లేదని కనీసం వృత్తి ధర్మాన్నైనా నిజాయితీగా ప్రదర్శించి చనిపోయిన వ్యక్తిపై అబాండాలు వేయకండని గౌరవంగా సూచించారు. మీరు నమ్మిన నమ్మకపోయినా ప్రపంచ దేశాలన్నీ పాస్టర్ హత్యపై క్షుణ్ణంగా పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తున్న సంగతిని మర్చిపోవద్దన్నారు. తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ,సీఎంలు తక్షణమే స్పందించి ప్రవీణ్ పగడాల హత్యపై జరిగిన కుట్రని చేదించాలన్నారు. లేదంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రూపంలో మరో రక్షణ పోరాటం జరిగే ఆస్కారం ఉందన్నారు. ప్రభుత్వాలు నిజాయితీగా పాలించినప్పుడు నిజాన్ని అబద్ధం చేయడం ఎంతటి దుర్మార్గమో ఇప్పటికైనా పసిగట్టాలన్నారు. మనుషులను చంపడమే మతం ఐతే మతాలను సృష్టించిన ధర్మాన్ని కూడా చంపినట్టేనన్నారు. మతాన్ని చంపి మనుషుల్ని బతికించాలి గాని మనుషుల్ని చంపి మతాలను బతికిస్తాం అనుకోవడం పిచ్చి మూర?త్వం అన్నారు. సర్వ మతాలకు సమాన ప్రాధాన్యతను ఇచ్చే భరతమాత ముద్దుబిడ్డలంగా జీవిస్తూ భరతమాత కూడా పసిగట్టలేని ,ఊహించలేని కుట్రలను కొనసాగిస్తుండడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారిపోయిందని దానినే మతసామరస్యదారులు అనుకరిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. పాస్టర్ ప్రవీణ్ హత్యకుట్రను చేదించడంలో విఫలమవుతున్న ప్రభుత్వ అధికారుల యంత్రంగాలు తెలుగు సినిమా రంగాలలో క్రైమ్ సినిమాలను నిర్మించే సంచనాల డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ లాంటి డైరెక్టర్ కూడా వీళ్ళముందు పనికి రాకుండా పోతుండని తెలుగు రాష్ట్రాల ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. తెలుగు జాతిని చూసి భారతదేశం సిగ్గుతో తలదించుకునే పని మాత్రం చేయకండి సుమీ అంటూ చురకలు వేశారు.

# నింగికేగిసిన "అరుణతార"కామ్రేడ్ రేణుక

మొదటి పేజీ తరువాయి

ఒకవైపు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ తన రచన ద్వారా అమరవీరుల త్యాగాలను కీర్తిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉన్నత చదువులు చదివిన ఒక విద్యావంతురాలు అమరత్వం పొందడం చాలామంది విప్లవ సానుభూతిపరులను,మేధావులను కలవరపరుస్తుంది. న్యాయవిద్య అభ్యసించిన తదుపరి ,తిరుపతి లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ,అటు మహిళా సంఘం లో కీలకంగా పనిచేస్తూ రేణుకఏ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లిన రేణుక మరణం వరకు 35 ఏళ్ల క్రితం పార్టీలోకి వెల్లిన చైతు విప్లవోద్యమంలో కొనసాగుతూ స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది తాను దోపిడీదారుల గుండెల్లో బాకులా, అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం పీడిత ప్రజల పక్షాన నిలబడి తన చివరి శ్వాస వరకు పోరాడుతూ కార్పొరేట్ పెట్టుబడుదారుల కాపలా కుక్కలైనటువంటి ప్రభుత్వ యంత్రాంగానికి బానిసలుగా పనిచేస్తున్న సైనిక బలగాల చేతులో అమరత్వం పొందడం చాలా బాధాకరమైన విషయంగా కడవెండి గ్రామస్తులు రేణుక యొక్క గత స్మృతులు నెమరు వేసుకుంటున్నారు.రేణుక తండ్రి సోమయ్య (సార్)ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు .తనకు ఇద్దరు సోదరులు ఉన్నారు ఒక సోదరుడు గుమ్మడి వెళ్లి రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ, ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్ఏపూసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బి బి సి(తెలుగు) లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసే అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయిలొంగిపోయినట్లు తెలిసింది.కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామంగా,విప్లవాల ఖిల్లా గా పేరుంది. రేణుకఏచైతు మరణంతో కడవెండి గ్రామం లో విషాద ఛాయలు నెలకొన్నాయి. కడవండి గ్రామం నుంచి వెళ్లిపోయి రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదులోని నాగారంలో ఉంటున్నట్టు సమాచారం రేణుక మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి చతిస్గడ్ వెళ్తున్నట్టు తెలిసింది. వీళ్ళ కుటుంబం ఆదర్శ బావాలు గల కుటుంబంగా పేరుంది వీరి మేనమామ సైతం రవి అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తుంది.

# సన్నగిల్లుతున్న రక్షణ సిబ్బంది ఆశలు



మండలే: మయన్మార్, థాయిలాండ్ లలో భారీ భూకంపం దాటికి 1,700 మంది మరణించి ఉంటారని అంచనా. అనేక ప్రాంతాల్లో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి. మయన్మార్ లోని మండలే అను ప్రాంతంలో శిథిలాల కింద చిక్కుకున్న వారిని ప్రాణాలతో బయటపడేయాలనే రక్షణ సిబ్బంది ఆశలు సన్నగిల్లుతున్నాయి. అనేక మంది నిర్వాసితులు రాత్రి బహిరంగ ప్రదేశంలో నిద్రపోయారు. సోమవారం తెల్లవారుజామున 1.7 మిలియన్లకు పైగా జనాభా ఉన్న మధ్య మయన్మార్ నగరంలో పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ సహాయక చర్యలు అంత చురుగ్గా లేవు. దీనికి కారణం ఆ ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు అని తెలుస్తోంది. తీవ్ర ఎండలు కారణంగా రెస్క్యూ కార్మికులను అలసిపోతున్నారని, మృతదేహాలు వేగంగా కుళ్ళిపోవడంతో గుర్తించడం క్లిష్టంగా మారిందని తెలిపారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ చేరుకునే అవకాశం ఉంది. ఆదివారం సాయంత్రం మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరంలో కూలిపోయిన అపార్ట్‌మెంట్ బ్లాక్‌లో శిథిలాల కింద చిక్కుకున్న గర్భిణీ స్త్రీ ప్రాణాలను కాపాడలేకపోవడంతో నిరుత్సాహానికి గురైయ్యారు. దాదాపు 55 గంటలకు పైగా రక్షణ చర్యలు చేపట్టి ఆమె కాలును తొలగించి ఆమెను బయటకు తీశారు. అయితే తరువాత ఆమె మృతి చెందింది. ముస్లిం ఆరాధకులు సోమవారం ఉదయం నగరంలోని ధ్వంసమైన మసీదు దగ్గర ఇస్లామిక్ ఉపవాస మాసం రంజాన్ తర్వాత వచ్చే సెలవుదినం అయిన ఈద్ అల్-ఫితర్ యొక్క మొదటి ప్రార్థనలు చేశారు. వందలాది మంది బాధితుల అంత్యక్రియలు సోమవారం కూడా జరుగుతాయని భావిస్తున్నారు.

# త్వరలో భారీ సుంకాల ప్రణాళికను ప్రకటిస్తా

ఎయిర్ ఫోర్స్ వన్: భారీ సుంకాల ప్రణాళికను బుధవారం నాడు ఆవిష్కరిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీనిని ఆయన "విముక్తి దినోత్సవం" గా పేర్కొన్నారు. 10 నుండి 15 దేశాలకు పరిమితం కాకుండా అన్ని దేశాలకు పరస్పర సుంకాలు ఈ ప్రణాళికలో ప్రకటించనున్నట్లు ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో తెలిపారు. చైనా నుండి వచ్చే అన్ని వస్తువులపై సుంకాలను పెంచడంతో పాటు, అల్యూమినియం, ఉక్కు మరియు ఆటోలపై ఆయన ఇప్పటికే సుంకాలను విధించారు. అమెరికా ఎగుమతులపై రుసుములు వసూలు చేసే దేశాలపై పరస్పర సుంకాల సూట్‌ను విధిస్తానని, ఆ దేశాల సుంకాలకు అనుగుణంగా ఉంటామని హామీ ఇస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. యుఎస్ వాణిజ్య అధికారులను దేశం వారీగా వెళ్లి, తగిన ప్రతి-చర్యల జాబితాను రూపొందించాలని ఆదేశిస్తూ ఫిబ్రవరిలో ట్రంప్ ఒక మెమోరాండంపై సంతకం చేశారు.



జై భీమ్ POWER OF PEOPLE

# భారీగా తగ్గిన టోల్ ట్యాక్స్

కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. రవాణా మార్గాలు పెరిగిన తర్వాత రోడ్డు ప్రయాణాలు సరదా మారిపోయాయి. ప్రయాణ ధోరణి ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు మరింత ఎక్కువ రోడ్డు ప్రయాణాలు చేయడం ప్రారంభించారు. అయితే కారు తీసుకొని ప్రయాణం ప్రారంభించాలనుకుంటే, ముందుగా మ్యాప్‌ని చూసి, ఆ తర్వాత టోల్ ఎంత ఖర్చవుతుందో చూస్తాం. ఇటీవల టోల్ ట్యాక్స్ చూసిన తర్వాత, కొన్నిసార్లు మన ప్లాన్‌లను కూడా రద్దు చేసుకుంటాం. అయితే కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్‌ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి




రూ.15, ఇరువైపులా కలిపి రూ.30, తేలికపాటి ట్రాన్స్‌పోర్టు వాహనాలకు అయితే ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.50, ఇరువైపులా కలిపి రూ.75 వరకు తగ్గించినట్లు ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ.5, ఇరువైపులా కలిపి రూ.10 చొప్పున మాత్రమే తగ్గించారు. 24 గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని ఎన్‌హెచ్‌ఏఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. 2026 మార్చి 31 వరకు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉంటాయని తెలిపింది. ఇదిలావుంటే, తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ సంస్థ రూ.1,740 కోట్లతో బీవోటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 2012 డిసెంబరు నెల నుంచి పంతంగి, కొర్లపహాడ్, చిలకల్లు వద్ద ఉన్న మూడు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది. గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్‌హెచ్‌ఏఐ ఏజెన్సీల ద్వారా చేపడుతోంది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ ట్యాక్స్‌లను పెంచుకునేందుకు ఒప్పందం ఉండేది. ఇప్పుడు ఎన్‌హెచ్‌ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్న నేపథ్యంలో టోల్ టాక్సులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.

# BSNL టవర్లను 5జిగా మారుస్తాం




ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ దేశ వ్యాప్తంగా ఒక్క లక్ష 4జి మొబైల్ టవర్లను స్వదేశీ పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిందని కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. వీటిని వచ్చే జూన్ నుంచి 5జిగా మార్చే ప్రక్రియను చేపట్టనున్నామని చెప్పారు. సెప్టెంబర్ 2023 నుంచి 2025 మార్చి 5 మధ్య 83,629 బిఎస్ఎన్ఎల్ టవర్లను 4జిగా ఆధునీకరించామని ఇటీవలే పార్లమెంట్‌కు మంత్రి తెలిపారు. మరో 74,123 సైట్లను 4జిగా మార్చనున్నామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ యోజన కింద వీటిని అప్‌గ్రేడ్ చేస్తోన్నామని చెప్పారు. ప్రభుత్వం డైరెక్ట్ టు డివైస్ ఉపగ్రహ సేవలను ప్రారంభించిందని సింధియా తాజాగా వెల్లడించారు. ఈ సాంకేతికతలో నెట్‌వర్క్‌కు కనెక్ట్ కానప్పుడు కూడా స్మార్ట్‌ఫోన్ నుంచి సందేశాలను పంపొచ్చన్నారు. అప్పుడు కనెక్టివిటీ మొబైల్ టవర్ నుంచి కాకుండా ఉపగ్రహం నుంచి నేరుగా అందుతుందన్నారు. భారత్‌లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీని కోసం ఇతర అనేక కంపెనీలు సైతం ఆసక్తిని చూపిస్తున్నాయన్నారు. శాటిలైట్ ఇంటర్నెట్ కమ్యూనికేషన్ సేవల కోసం ఇప్పటికే రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్‌కు అనుమతులు ఇచ్చామని చెప్పారు. ప్రస్తుతం భారత్‌లో నాలుగు టెలికం కంపెనీలు ఉన్నాయన్నారు. 2014లో 90కోట్ల మంది మొబైల్ వినియోగదారులు ఉండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 120 కోట్లకు పైగా పెరిగిందన్నారు. 97 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌కు శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ప్రయివేటు టెల్కోలకు స్పెక్ట్రం ఫీజులు, వేలం లేకుండానే ఈ సేవలకు అనుమతులు ఇవ్వడంపై ఆందోళనలు వ్యక్తమవుతోన్న విషయం తెలిసిందే.

## 5.44 లక్షలకే 7 సీటర్ కారు.. 27 కి.మీ మైలేజ్..

మార్కెట్లో బడ్జెట్ విభాగంలో సరసమైన 7 సీట్ల కార్లు వస్తున్నాయి. దీంతో కుటుంబ తరగతిలో వాటి డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. ఇప్పుడు అందరూ హ్యాచ్‌బ్యాక్, సెడాన్ కార్లను కొనటం ఆపేసి ఈ చౌకైన 7 సీట్ల కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, కార్ల కంపెనీలు ఇప్పుడు గతంలో కంటే ఈ విభాగంపై ఎక్కువ దృష్టి పెట్టడం ప్రారంభించాయి. ఇప్పుడు మీరు కూడా మీ కుటుంబానికి సరసమైన ధరలో 7 సీట్ల కారు కొనబోతున్నట్లయితే, మారుతి ఈకో కారు మీకు ఉత్తమం అని చెప్పవచ్చు. మారుతి ఈకో కారు 5, 7 సీట్లలో మార్కెట్లో లభిస్తుంది. ఈ కారు శక్తి విషయానికొస్తే.. ఇది 1.2 ా పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. మారుతి ఈకో 81ా శక్తిని, 104 చీఎ టార్క్‌ను ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది జచీ+ ఆప్షన్ లో కూడా అందుబాటులో ఉంది. ఇక మైలేజ్ విషయానికి వస్తే.. మారుతి ఈకో కారు పెట్రోల్ మోడ్‌లో 20 కి.మీ/లీటర్ మైలేజీని అందిస్తుంది. మరోవైపు.. ఈ కారు జచీ+ మోడ్‌లో 27 కి.మీ/కీ.మీ మైలేజీని ఇస్తుంది. భద్రత కోసం..మారుతి ఈకోలో డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, జుదీణ తో కూడిన యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, చైల్డ్ లాక్, స్లైడింగ్ డోర్లు, డ్రైవర్, ప్యాసింజర్ సైడ్ ఎయిర్‌బ్యాగ్‌లు, రివర్స్ పార్కింగ్ సెన్సార్ వంటి ప్రత్యేక లక్షణాలు ఇందులో ఉన్నాయి. కాగా, ఈకో ధర రూ. 5.44 లక్షల నుండి ప్రారంభమవుతుంది.




## చట్ట ప్రకారం ఎంత బంగారం ఉండొచ్చు..



ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వ్యక్తుల వద్ద ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. లిమిట్‌కు మించి బంగారం ఉంటే మాత్రం.. దానికి లెక్కలు చూపించాల్సి ఉంటుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని 132 సెక్షన్ ఈ విషయాన్ని సూచిస్తోంది. ఇన్కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహించినప్పుడు.. మీ వద్ద పరిమితికి మించి గోల్డ్ లభిస్తే.. అవి ఎలా వచ్చాయో లెక్కలు చూపించాలి. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాలి. వారసత్వంగా సంక్రమించిన నగలైతే.. గిఫ్ట్ రూపంలో వచ్చిన డాక్యుమెంట్స్ కూడా ఇవ్వాలి. లేదంటే జప్తు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. మన దేశం ప్రజలు బంగారు ప్రియులు. బంగారు ఆభరణాలను ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఆర్థిక స్థోమతకు తగ్గట్టుగా నగదును పొదుపు చేసుకుని మరీ పసిడిని కొనుగోలు చేస్తుంటారు. పండగలు, పెళ్లిళ్లు ఇలా శుభకార్యం ఏదైనా బంగారం కొంటూనే ఉంటారు. బంగారాన్ని ఓ హోదాగా భావించి ఒంటి నిండా బంగారు ఆభరణాలతో ముస్తాబు అవుతారు. ఎక్కడికెళ్లినా సరే బంగారం ఉండాల్సిందే. అయితే బంగారం గురించి కొన్ని నిజాలు తెలుసుకుందాం? అసలు మీరు ఒంటినిండా బంగారం వేసుకుంటున్నారు కదా అది ఎంత వరకు మీ దగ్గర ఉండాలో అన్న విషయం ఎవరికైనా తెలుసా? మోతాదుకి మించి బంగారం మీ వద్ద ఉంటే ఏం జరుగుతుందో తెలుసా? ఆదాయపు పన్ను చట్టం ప్రకారం, వ్యక్తుల దగ్గర ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఈ లిమిట్ మించితే, దాని గురించి లెక్కలు చూపించాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని సెక్షన్ 132 ఈ నియమాన్ని సూచిస్తుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు చేసినప్పుడు, పరిమితి కంటే ఎక్కువ బంగారం దొరికితే, దాని మూలం గురించి వివరణ ఇవ్వాలి. సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించాలి. వారసత్వంగా వచ్చిన నగలైతే, గిఫ్ట్‌గా వచ్చినట్లు ఆధారాలు చూపాలి. లేకపోతే, ప్రభుత్వం దానిని జప్తు చేయవచ్చు.

## ఈ సంవత్సరంలో స్టాక్ మార్కెట్‌కు ఏయే రోజుల్లో సెలవలంటే..

ఈద్-ఉల్-ఫితర్ నేపథ్యంలో స్టాక్ మార్కెట్లకు సెలవు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజితో పాటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో కూడా కార్యాకలపాలకు బ్రేక్ పడింది. ఇక్విటీలు, డెరివేటివ్స్, కరెన్సీ మార్కెట్లు, ఎస్ఎల్‌బీ, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ వంటివాటి ట్రేడింగ్ మళ్లీ రేపటి నుంచి ప్రారంభం కానుంది. తమ వ్యూహాలను సమీక్షించుకునేందుకు ట్రేడర్లకు సెలవులు ఓ గొప్ప అవకాశం. ఫ్రొర్ట్ పోలియోల పనితీరును జాగ్రత్తగా సమీక్షించి లాభాలను పెంచుకునేందుకు సెలవుల్లోనే అవకాశం దొరకుతుంది. అంతేకాకుండా, సెలవుల్లో కుటుంబసభ్యులతో గడపడం కూడా మానసిక ఉల్లాసాన్ని ఇస్తుంది. మరింత ఉత్సాహంగా మరుసటి రోజు పనిలోకి దిగే మూడ్‌ను సెట్ చేస్తుంది. ఈ ఏడాదిలో స్టాక్ మార్కెట్లకు మొత్తం 14 సెలవలు ఉన్నాయి. మహాశివరాత్రి, హోలీ సెలవులు పూర్తయ్యాయి. భారత్‌లోని స్టాక్ ఎక్స్ఛేంజీలల్లో జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ అతిపెద్దది. 3.4 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ప్రపంచంలోనే నెం.1 స్థానంలో ఉంది. ఎన్ఎస్ఈలో సోమవారం నుంచి శుక్రవారం వరకూ ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.30 వరకూ ట్రేడింగ్ సాగుతుంది. శని, ఆదివారాల్లో మాత్రం కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోతాయి. వారాంతాలతో పాటు జాతీయ, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన రోజుల్లో కూడా ఎన్ఎస్ఈ కార్యకలాపాలకు సెలవు ప్రకటిస్తారు.



## సొంత కంపెనీకే 'ఎక్స్'ను అమ్మేసిన ఎలన్ మస్క్

ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'ఎక్స్' (గతంలో ట్విట్టర్)ను విక్రయించినట్లు ఎలన్ మస్క్ వెల్లడించారు. అయితే దీన్ని తన సొంత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ అయినటువంటి 'ఎక్స్‌ఏఐ'కే 33 బిలియన్ల డాలర్ల (దాదాపు రూ.2.82 లక్షల కోట్లు)కు అమ్మేసినట్లు 'ఎక్స్' వేదికగా మస్క్ ప్రకటించారు. ఈ లావాదేవీ పూర్తిగా స్టాక్ రూపంలో జరిగిందన్నారు. తాజా స్వాధీనంతో ఎక్స్‌ఏఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధారించారు. 2022 అక్టోబర్‌లో ట్విటర్‌ను 44 బిలియన్ డాలర్ల (రూ.3.76 లక్షల కోట్లకు)కు ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. ఆ సంస్థలతో అనేక మార్పులు చేయడంతో పాటుగా ట్విట్టర్ పేరును కూడా ఎక్స్‌గా మార్చారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించి వారిని రోడ్డున పడేశారు. చాట్‌జిపిటికి పోటీగా గతేడాది మస్క్ 'ఎక్స్‌ఏఐ'ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎక్స్‌ఏఐ అధునాత ఏఐ సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానించడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు.



# వాంఖడేలో తొలి మ్యాచ్ ఆడనున్న ముంబై..




ఈ ఐపీఎల్ సీజన్‌లో 12వ మ్యాచ్ ముంబై ఇండియన్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు సమానంగా కనిపిస్తున్నాయి. ఆసక్తికరమైన మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితిలో ఏ జట్టు విజయం సాధిస్తుందో చెప్పడం కష్టమే. కానీ, ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో తొలిసారి సొంతగడ్డపై ఆడనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయవంతమైన జట్టు ముంబై ఇండియన్స్, ఈ సీజన్‌లో తొలిసారిగా సొంత మైదానంలో ఆడబోతోంది. హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ జట్టు సోమవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం రెండు జట్లు పూర్తిగా సన్నద్ధమయ్యాయి. దీంతో వాంఖడే స్టేడియంలో ఉత్కంఠ పోరు జరగనున్నట్లు తెలుస్తోంది. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు ఈ సీజన్ ఇప్పటివరకు అంతగా కలసి రాలేదు. మొదటి రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత, రెండో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో 36 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఇటువంటి పరిస్థితిలో ఇప్పుడు వరుసగా రెండు పరాజయాల తర్వాత, ఈ సీజన్‌లో తొలి విజయాన్ని నమోదు చేయాలనే ఉద్దేశ్యంతో సొంత మైదానంలోకి రానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ గురించి మాట్లాడితే, ఆ జట్టు సీజన్ ఓపెనర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ చేతిలో ఘోర పరాజయం పాలైంది. కానీ, అజింక్య రహానె కెప్టెన్సీలో కేకేఆర్ జట్టు మరుసటి మ్యాచ్‌లోనే పునరాగమనం చేసి రాజస్థాన్ రాయల్స్‌ను సులభంగా ఓడించింది. మరి ఇప్పుడు ముంబై ఇండియన్స్‌పై ఆ విజయ పరంపరను కొనసాగిస్తుందో లేదో చూడాలి. ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య పోటీ ఎంతో ఉత్కంఠగా సాగుతుంది. ఈ రెండు జట్ల మధ్య పోటీ గురించి మాట్లాడితే, ముంబై ఇండియన్స్ ఏకపక్షంగా ఆధిక్యంలో ఉంది. ఎందుకంటే, ఇప్పటివరకు రెండు జట్లు 34 సార్లు తలపడ్డాయి. ఇందులో ముంబై ఇండియన్స్ 23 మ్యాచ్‌ల్లో గెలిచింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 11 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఈ ఐపీఎల్ సీజన్‌లో 12వ మ్యాచ్ ముంబై ఇండియన్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు సమానంగా కనిపిస్తున్నాయి. ఆసక్తికరమైన మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితిలో ఏ జట్టు విజయం సాధిస్తుందో చెప్పడం కష్టమే. కానీ, ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో తొలిసారి సొంతగడ్డపై ఆడనుంది. ఇటువంటి పరిస్థితిలో వాంఖడే పిచ్ పరిస్థితిని బట్టి చూస్తే.. ముంబైని ఓడిచడం కష్టమేనని తెలుస్తోంది.

# స్టార్క్ అద్భుత ప్రదర్శన..




ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ బౌలర్ మిచ్ స్టార్క్ అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసి.. సన్‌రైజర్స్ బ్యాట్స్‌మెన్లకు చుక్కలు చూపించాడు. దీంతో ఢిల్లీకి సన్‌రైజర్స్ 164 పరుగుల స్వల్ప టార్గెట్‌ను ముందుంచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ బ్యాట్స్‌మెన్లు ఢిల్లీ బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయారు. యువ బ్యాట్స్‌మెన్ అనికేత్ వర్మ (74) ఒంటరి పోరాటం చేసినప్పటికీ.. ఇతర బ్యాట్స్‌మెన్ల నుంచి సరైన సహకారం అందలేదు. అనికేత్‌తో పాటు క్లాసెన్(34), హెడ్(22) మినహా మిగితా బ్యాట్స్‌మెన్లు అందరూ సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. స్టార్క్‌తో పాటు కుల్దీప్ కూడా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఫామ్‌తో బ్యాటింగ్ చేస్తున్న అనికేత్‌తో పాటు మరో రెండు వికెట్లను పడగొట్టాడు. ఇక మోహిత్ శర్మ కూడా ఒక వికెట్ తీశాడు. దీంతో సన్‌రైజర్స్ 18.4 ఓవర్లలో 163 పరుగులు చేసి ఆలౌట్ అయింది.

## ఢిల్లీ బౌలర్లు ముందు కుప్పకూలిన సన్‌రైజర్స్

కుల్దీప్ యాదవ్ ఈ మ్యాచ్‌లో స్పిన్ బౌలింగ్ విభాగాన్ని నడిపించాడు. హైదరాబాద్‌కు గట్టి పోటీ ఇచ్చాడు. అతను తన 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 22 రన్స్ ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఆదివారం నాడు ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. ఢిల్లీ తరపున మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్ బౌలింగ్ బాధ్యతలను నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ తన స్పిన్ మాయాజాలంతో హైదరాబాద్ బ్యాట్స్‌మెన్‌ను చిత్తు చేశాడు. కుల్దీప్ యాదవ్ ఈ మ్యాచ్‌లో స్పిన్ బౌలింగ్ విభాగాన్ని నడిపించాడు. హైదరాబాద్‌కు గట్టి పోటీ ఇచ్చాడు. అతను తన 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 22 రన్స్ ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఇందులో హైదరాబాద్ టాప్ స్కోరర్ అనికేత్ వర్మ కూడా ఉన్నాడు. 15.5 ఓవర్‌లో అనికేత్ వర్మ (41 బంతుల్లో 74 రన్స్)ను ఔట్ చేసి హైదరాబాద్‌కు పెద్ద దెబ్బ ఇచ్చాడు. అభినవ్ మనోహర్, జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్‌లను కూడా పెవిలియన్‌కు చేర్చాడు. కుల్దీప్ ఎకానమీ రేటు 5.50తో ఢిల్లీ బౌలర్లలో అత్యంత తక్కువగా ఉంది. ఇది అతని నైపుణ్యాన్ని సూచిస్తుంది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున అత్యంత విజయవంతమైన బౌలర్‌గా మిచెల్ స్టార్క్ నిలిచాడు. అతను తన 3.4 ఓవర్లలో 35 రన్స్ ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. ఇది ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్‌గా అతని మొదటి ఐదు వికెట్ల ఘనత. స్టార్క్ హైదరాబాద్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు మోహిత్ శర్మకు కేవలం 1 వికెట్ మాత్రమే దక్కింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.4 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 163 రన్స్ చేసింది. హైదరాబాద్ తరపున అనికేత్ వర్మా (41 బంతుల్లో 74 రన్స్), హెన్రిక్ క్లాసెన్ (19 బంతుల్లో 32 రన్స్) మినహా ఇతర బ్యాట్స్‌మెన్‌లు పెద్దగా రాణించలేదు. ట్రావిస్ హెడ్ 12 బంతుల్లో 22 రన్స్ చేసినప్పటికీ మిగిలిన ఆటగాళ్లు నిరాశపరిచారు. అనికేత్, క్లాసెన్ లేకపోతే హైదరాబాద్ స్కోరు మరింత తక్కువగా ఉండేది. ఈ మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్, మిచెల్ స్టార్క్ అద్భుత బౌలింగ్ ప్రదర్శన హైదరాబాద్‌ను 163 రన్స్‌కే పరిమితం చేసింది. కుల్దీప్ తన స్పిన్‌తో హైదరాబాద్ బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేయగా, స్టార్క్ తన వేగంతో వారిని ఆటలోంచి తప్పించాడు.




# సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘోర ఓటమి!



సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 164 రన్స్ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ సునాయాసంగా ఛేదించింది. ఈ ఛేదనలో ఢిల్లీ బ్యాట్స్‌మెన్‌లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఓపెనర్లు జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్, ఫాఫ్ డు ప్లెసిస్ ఢిల్లీకి అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. ఐపీఎల్ 2025లో మార్చి 30, 2025న జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ సీజన్‌లో హైదరాబాద్‌కు ఇది వరుసగా రెండో ఓటమి కాగా, ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ జట్టు 18.4 ఓవర్లలో 163 రన్స్ చేసింది. దీనికి జవాబుగా ఢిల్లీ క్యాపిటల్స్ 16వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని సాధించి విజయం సాధించింది. ఈ విజయంలో ఫాఫ్ డు ప్లెసిస్ అర్ధసెంచరీ (50) కీలక పాత్ర పోషించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 164 రన్స్ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ సునాయాసంగా ఛేదించింది. ఈ ఛేదనలో ఢిల్లీ బ్యాట్స్‌మెన్‌లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఓపెనర్లు జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్, ఫాఫ్ డు ప్లెసిస్ ఢిల్లీకి అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. ఫాఫ్ డు ప్లెసిస్ తన అర్ధసెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చడంలో నిర్ణయాత్మక పాత్ర పోషించాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్లు 81 రన్స్ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. మెక్‌గర్క్ 38 రన్స్ సాధించగా, ఫాఫ్ డు ప్లెసిస్ 27 బంతుల్లో 50 రన్స్‌తో తుఫాను ఇన్నింగ్స్ ఆడాడు. డు ప్లెసిస్ ఈ ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టి ఢిల్లీ విజయానికి బలమైన పునాది వేశాడు. అభిషేక్ పోరెల్ ఢిల్లీ క్యాపిటల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతను 18 బంతుల్లో అజేయంగా 34 రన్స్ చేసి, ఒక సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు. అలాగే ట్రిస్టన్ స్టబ్స్ 14 బంతుల్లో 21 రన్స్‌తో అజేయంగా నిలిచాడు. ఈ ఇద్దరూ ఢిల్లీని సునాయాస విజయం వైపు నడిపించారు. ఐపీఎల్ 2025లో తన మొదటి మ్యాచ్ ఆడిన కేఎల్ రాహుల్ పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయినప్పటికీ 5 బంతుల్లో 15 రన్స్‌తో అలరించాడు. అతను 2 ఫోర్లు, 1 సిక్సర్ కొట్టి తన చిన్న ఇన్నింగ్స్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల టేబుల్‌లో తమ స్థానాన్ని మెరుగుపరుచుకుంది. ఢిల్లీ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించి 4 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలిచింది. అయితే హైదరాబాద్ వరుస ఓటములతో ఒత్తిడిలో పడింది.

# చెన్నై సూపర్ కింగ్స్‌కు మరో బిగ్ షాక్..



రాజస్థాన్ రాయల్స్ మొదట బ్యాటింగ్ చేసి 182 పరుగులు సాధించింది. మొదటి ఓవర్‌లో యశస్వి జైస్వాల్ రూపంలో వికెట్ పడిన తర్వాత నితీష్ రాణా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య ఐపీఎల్ 2025 11వ మ్యాచ్ గౌహతిలో ఆడనున్నారు. ఆర్‌ఆర్ మొదట బ్యాటింగ్ చేస్తూ 182 పరుగులు సాధించింది. దీనికి ప్రతిస్పందనగా చెన్నై జట్టు కేవలం 176 పరుగులు మాత్రమే చేయగలిగి, 6 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. చెన్నైకి ఐపీఎల్ 2025లో ఇది వరుసగా రెండో ఓటమి. ఇంతకు ముందు జట్టు ఆర్సీబీతో ఓడిపోయింది. మరోవైపుఆర్‌ఆర్ ఐపీఎల్ 2025లో తమ మొదటి విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో వనిందు హసరంగా, నితీష్ రాణా హీరోలుగా నిలిచారు. ఆదివారం ఐపీఎల్‌లో ఆడిన డబుల్ హెడర్‌లోని రెండవ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చెన్నై సూపర్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 182 పరుగులు సాధించింది. దీనికి బదులుగా చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 176 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఎంఎస్ ధోనీ ఈ రోజు సరైన సమయంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను మ్యాచ్‌ను గెలిపిస్తాడని ఆశించారు. కానీ అది జరగలేదు. 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ సీఎస్‌కే ఆరంభం దారుణంగా ఉంది. ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ రచిన్ రవీంద్రను మొదటి ఓవర్‌లోనే జోఫ్రా ఆర్చర్ సున్నాకి ఔట్ చేశాడు. ఆ తర్వాత రాహుల్ త్రిపాఠి, రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి 46 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. త్రిపాఠి 19 బంతుల్లో 23 పరుగులు చేసి వనిందు హసరంగా బంతికి క్యాచ్ ఔట్ అయ్యాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన శివమ్ దూబే 10 బంతుల్లో 18 పరుగులు చేసి వనిందు హసరంగా బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఈ చిన్న ఇన్నింగ్స్‌లో అతను 2 సిక్సర్లు, 1 ఫోర్ కొట్టాడు. కానీ అతని వికెట్ తర్వాత సీఎస్‌కేపై ఒత్తిడి పెరిగింది. ఆ తర్వాత విజయ్ శంకర్ కూడా 9 పరుగులు చేసి వనిందు హసరంగా బంతికి బోల్డ్ అయ్యాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 63 పరుగులతో చక్కని ఇన్నింగ్స్ ఆడాడు. కానీ అతన్ని కూడా హసరంగానే తన బాధితుడిగా చేశాడు.రాజస్థాన్ రాయల్స్ మొదట బ్యాటింగ్ చేసి 182 పరుగులు సాధించింది. మొదటి ఓవర్‌లో యశస్వి జైస్వాల్ రూపంలో వికెట్ పడిన తర్వాత నితీష్ రాణా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతను 36 బంతుల్లో 81 పరుగుల తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 5 సిక్సర్లు, 10 ఫోర్లు కొట్టాడు. చివరి 8 ఓవర్లలో చెన్నై సూపర్ కింగ్స్ పరుగుల వేగాన్ని, వరస వికెట్లను తీసి రాజస్థాన్‌ను 182 పరుగులకు కట్టడి చేసింది. 12 ఓవర్ల తర్వాత రాజస్థాన్ రాయల్స్ స్కోరు 129 పరుగులు ఉండగా, 7 వికెట్లు చేతిలో ఉన్నాయి. రాజస్థాన్ చివరి 8 ఓవర్లలో కేవలం 53 పరుగులు మాత్రమే చేసింది. ఖలీల్ అహ్మద్, మతీషా పతిరానా, నూర్ అహ్మద్ ఒక్కొక్కరు 2 వికెట్లు తీశారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సామాన్యుడి ఆయుధంగా

# బాలయ్య సరైన మాట



మాములుగా స్టార్ హీరోల విషయంలో కంబ్యాక్, సెకండ్ ఇన్నింగ్స్ పదాలు సాధారణంగా వినిపిస్తూ ఉంటాయి. ఏదైనా గ్యాప్ వచ్చినప్పుడు లేదా వరసగా ఫ్లాపులు చూసినప్పుడు మీడియా వర్గాలు ఈ పదాలను వాడుతాయి. కానీ బాలకృష్ణ మాత్రం తనకిది ఒంటబట్టదని తేల్చి చెప్పేశారు. ఆదిత్య 369 ఏప్రిల్ 4 రీ రిలీజ్ కాబోతున్న సందర్భంగా హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దీనికాయన విచ్చేసి పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్ తనకు తెలియదని, విజయవంతమైన సినిమాలు, మూడుసార్లు ఎమ్మెల్యే, అన్ స్టాపబుల్ షో, క్యాన్సర్ ఆసుపత్రి ఇలా అన్ని చేసుకుంటూ వచ్చానన్నారు.కొడుకుని, మనవడిని అందరిని మెప్పిస్తూ ఇప్పటి రెండు జనరేషన్లకు కనెక్ట్ అయ్యేలా అన్ని జానర్లలో చిత్రాలు చేయడం నాన్న నుంచి అందుకున్న స్ఫూర్తిగా చెప్పుకొచ్చారు. మాయాబజార్, సీతారామ కళ్యాణం, శ్రీ కృష్ణ పాండవీయం లాంటి క్లాసిక్స్ సరసన ఆదిత్య 369 ఉంటుందని, ప్రయోగాలకు ఎప్పుడూ ముందుండే తనకు ఈ సినిమా గొప్ప అనుభూతిని మిగిల్చిందని వివరించారు. భైరవ ద్వీపంలో కురూపి లాంటి సాహసవంతమైన పాత్రలను పోషించడానికి కారణాలు వివరించారు. అంతే కాదు ఆదిత్య 369 సీక్వెల్ త్వరలోనే ప్రారంభమవుతుందని, ఎట్టి పరిస్థితుల్లో ఆగేది లేదని ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. బాలయ్య అన్నారని కాదు కానీ నిజంగానే ఆయనకు సెకండ్ ఇన్నింగ్స్ అవసరం ఎప్పుడూ పడలేదు. ఏనాడూ గ్యాప్ తీసుకోలేదు. ఫ్లాపులు పలకరిస్తున్నా సరే వేగంగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్లు ఎన్నో సాధించారు. అఖండతో మొదలుపెట్టి మొన్నటి డాకు మహారాజ్ దాకా బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్లు అందుకున్నారు.

# కూలీ ఆలోచిస్తోంది...



బాక్సాఫీస్ కు ఈ ఏడాది సంక్రాంతి, ఉగాది తర్వాత అత్యంత కీలకమైన సీజన్ ఆగస్ట్ 15 స్వాతంత్ర దినోత్సవం. లాంగ్ వీకెండ్ క్యాష్ చేసుకోవడం కోసం నిర్మాతలు ఆ డేట్ మీద పెద్ద కన్నే వేశారు. జూనియర్ ఎన్టీఆర్ %-% హృతిక్ రోషన్ వార్ 2 ఒక రోజు ముందు అంటే ఆగస్ట్ 14 వస్తున్న సంగతి తెలిసిందే. ఉన్న కాసిన్ని అనుమానాలను నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ ఇటీవలే నివృత్తి చేసింది. ఖచ్చితంగా చెప్పిన తేదీకే వస్తామని స్పష్టం చేసింది. ఈ కారణంగానే సూపర్ స్టార్ రజనీకాంత్ కూలికి వేరే ఆప్షన్ కోసం చూస్తున్నారు నిర్మాతలు. కానీ ఒక కన్నడ ప్యాన్ ఇండియా మూవీ ఐ డోంట్ కేర్ అంటూ క్లాష్ కి సిద్ధపడుతోంది.శాండల్ వుడ్ స్టార్స్ శివరాజ్ కుమార్, ఉపేంద్ర నటించిన 45 టీజర్ ఇవాళ వచ్చింది. నిమిషం వీడియోలో ఎంత వెరైటీ కంటెంట్ ఇవ్వబోతున్నారో శాంపిల్ చూపించారు. వీళ్ళతో పాటు రాజ్ బి శెట్టి కూడా ఒక ప్రధాన పాత్ర చేయడం అంచనాలు పెంచుతోంది. ఈ సినిమాను ఆగస్ట్ 15 రిలీజ్ చేయబోతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అంటే వార్ 2 ఉందని తెలిసి కూడా రిస్క్ చేస్తున్నారంటే చాలా బలమైన నమ్మకం ఉన్నట్టేగా. అర్జున్ జన్య సంగీతం, రచన , దర్శకత్వం వహించిన ఈ ఫాంటసీ సైకాలజిక్ థ్రిల్లర్ చాలా పెద్ద బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. అంచనాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. ఈ లెక్కన వార్ 2 రావడం గురించి కొన్ని అనుమానాలు ఇతర ఇండస్ట్రీలలో ఉన్న విషయం అర్థమవుతోంది. ఇంకా నాలుగున్నర నెలల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే ప్రమోషన్లు మొదలుకావడం చూస్తే ఆ సీజన్ ఎంత ముఖ్యమైందిగా మారిందో వేరే చెప్పనక్కర్లేదు. ఇక కూలీ ఎలాంటి డెసిషన్ తీసుకోలేదు. ఆగస్ట్ చివరి వారం వైపు కన్నేస్తోంది.

# తమ్ముడు త్వరగా రావడం సేఫేనా

నితిన్ లేటెస్ట్ రిలీజ్ రాబిన్ హుడ్ బాక్సాఫీస్ ఫలితం చేదుగా వచ్చేసింది. ఎడతెరిపి లేకుండా ప్రమోషన్లు చేసినా, డేవిడ్ వార్నర్ ని తీసుకొచ్చి పబ్లిసిటీలో భాగం చేసినా లాభం లేకపోయింది. మంచి వినోదం ఇస్తాడని పేరు తెచ్చుకున్న దర్శకుడు వెంకీ కుడుముల నుంచి ఇలాంటి అవుట్ పుట్ రావడం చూసి ఇండస్ట్రీ జనాలు కూడా ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే అనిల్ రావిపూడి తర్వాత ఎంటర్ టైన్మెంట్ పరంగా అంత ముద్ర ఇతను వేయగలడనే అభిప్రాయం ప్రేక్షకుల్లో ఉంది. ఇప్పుడది తగ్గింది. ఇంకోవైపు ఫ్లాపులకు అడ్డుకట్ట పడుతుందనుకున్న నితిన్ మళ్ళీ ఎదురుచూపుల్లో ఉండాల్సి వస్తోంది.దీని సంగతలా ఉంచితే నితిన్ తర్వాతి సినిమా తమ్ముడు సిద్ధమవుతోంది. దిల్ రాజు నిర్మాణంలో పెద్ద బడ్జెట్ తో దీన్ని రూపొందిస్తున్నారు. ఒక యాక్షన్ ఎపిసోడ్ కోసమే రెండు కోట్లు ఖర్చు పెట్టారనే వార్త ఆ మధ్య హాట్ టాపిక్ గా మారింది. వకీల్ సాబ్ తర్వాత చాలా గ్యాప్ వచ్చేసిన దర్శకుడు వేణు శ్రీరామ్ ఈసారి ఫ్యామిలీ ఎలిమెంట్స్, యాక్షన్ మిక్స్ చేసుకుని తమ్ముడు రాసుకున్నాడు. అక్క తమ్ముడు సెంటిమెంట్ ఓ రేంజ్ లో పేలుతుందని ఇన్ సైడ్ టాక్. సీనియర్ నటి లయ, నితిన్ కాంబో చాలా బాగా వచ్చిందని అంటున్నారు. కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్ గా నటించింది. ఇక్కడిదాకా బాగానే ఉంది తమ్ముడుని త్వరగా తీసుకురావడం సేఫేనా అంటే ఔననే చెప్పాలి. ఎందుకంటే నితిన్ కు అర్జెంట్ గా డ్యామేజ్ రిపేర్ జరగాలి. ఒక మంచి కంటెంట్ ఉన్న సినిమాతో మళ్ళీ రేసులోకి తిరిగి రావాలి. ఎలాగూ ఎల్లమ్మకు కొంచెం టైం ఎక్కువ పడుతుంది. ఈలోగా ఒక పెద్ద హిట్టుతో బ్రేక్ తీసుకుంటే బిజినెస్ పరంగా తర్వాతి చిత్రాలకు ఉపయోగపడుతుంది. ట్రైలర్ చూశాక అంచనాలు మారిపోతాయని దిల్ రాజు తన సన్నిహితులతో అంటున్న మాట హైప్ పెంచుతోంది. ఒకవేళ ఏదైనా కారణం వల్ల హరిహర వీరమల్లు కనక మే 9 రాకపోతే తమ్ముడుని అదే డేట్ కి దింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.



# అర్ధరాత్రి వేళ సికందర్ పైరసీ కలకలం

ఇవాళ సల్మాన్ ఖాన్ సికందర్ ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలయ్యింది. ప్రమోషనల్ కంటెంట్ బజ్ ని పెంచలేకపోయినా కండల వీరుడి మాస్ ఖచ్చితంగా ప్రేక్షకులను మెప్పిస్తుందనే నమ్మకం దర్శక నిర్మాతల్లో కనిపించింది. అయితే ఇండియాలో మొదటి షో పడకముందే అర్ధరాత్రి పైరసీ ప్రత్యక్షం కావడంతో ఒక్కసారిగా ఫ్యాన్స్ షాక్ తిన్నారు. సమాచారం అందుకున్న నిర్మాత సాజిద్ నడియాడ్ వాలా వేంటనే రంగంలోకి దిగి తన బృందం సహాయంతో ఆరు వందలకు పైగా సైట్లలో లింకులు తీయించినా సరే అప్పటికే ప్రింట్ రకరకాల మాధ్యమాల ద్వారా వైరలైపోయి చాలా దూరం వెళ్ళింది.ఇది ఒకరకంగా ఇండస్ట్రీ చివరి ప్రమాద హెచ్చరికగా చెప్పాలి. ఎందుకంటే నిర్మాతలు ఇప్పటికైనా తమకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించకపోతే భవిష్యత్తులో ఇవాళ మౌనంగా ఉన్న వాళ్లే బాధితులుగా మారొచ్చు. అలా జరగకుండా ఉండాలంటే అసలు మూలాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలి. విదేశీ సర్వర్లు అయినా సరే ఐపి అడ్రెస్ ద్వారా అక్కడి ప్రభుత్వాలకు సమస్యని విన్నవించి నిందితులకు శిక్షలు పడేలా చూడాలి. స్పష్టమైన ఆడియోతో హెచ్డి ప్రింట్లు ఇలా వచ్చేయడం గత ఆరేడు నెలల నుంచి ఎక్కువయ్యింది. గేమ్ ఛేంజర్, పుష్ప 2, డాకు మహారాజ్ ఇలా అన్ని వీటిబారిన పడి నష్టపోయినవే. గతంలో పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సైతం రిలీజ్ కు ముందే ప్రింట్ బయటికి రావడం అప్పట్లో సంచలనం. ఆ టైంలో ఫైవ్ జి, ఇంటర్ నెట్ ఇప్పుడంతా స్పీడ్ తో అందరికి అందుబాటులో లేవు. కానీ ఇప్పుడలా కాదు. టెలిగ్రామ్ లాంటి ఒక యాప్ ఉంటే చాలు సర్వం వచ్చి పడుతోంది.

# ఆకట్టుకుంటున్న 'జగ్గారెడ్డి' గ్లింప్స్

మాస్ లీడర్, జననేత జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ లాంఛనంగా ప్రారంభించారు ఆయన కుమార్తె జయలక్ష్మీ రెడ్డి, భరత్ సాయి రెడ్డి. ఉగాది పర్వదినాన ప్రారంభమైన ఈ సినిమా ఆఫీస్‌లో జరిగిన పూజలో పాల్గొన్నారు జగ్గారెడ్డి. విద్యార్థి నాయకుడిగా ప్రయాణం మొదలు పెట్టి అంచెలంచెలుగా రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు జగ్గారెడ్డి. ఆయన సినిమా రంగంలో అడుగుపెడుతున్న కథలో టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. జగ్గారెడ్డి పేరుతో నిర్మాణం కానున్న ఈ మూవీ ప్రీపొడక్షన్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. త్వరలో ప్రారంభంకానున్న జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ ఉగాది పర్వదినాన ఆరంభించారు. ఈ సందర్భంగా మూవీ గ్లింప్స్‌ని రిలీజ్ చేసింది టీం. మోస్ట్ పవర్ ప్యాక్డ్ మాస్ లీడర్‌గా గ్లింప్స్‌లో కనిపించారు జగ్గారెడ్డి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 'దర్శకుడు రామానుజం చూపించిన జగ్గారెడ్డి వార్ ఆఫ్ లవ్ పోస్టర్‌కి మొదట ఆకర్షితుడునయ్యాను. ఆతర్వాత ఆయన చెప్పిన కథ నాకు నచ్చింది. అందులో నా పాత్ర నాదే. అంతా ఒరిజినల్, మీకు తెలిసిన జెగ్గారెడ్డిని తెరమీద చూస్తారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన నా ప్రయాణం రాష్ట్ర నాయకుడి వరకూ వచ్చిందంటే అందులో చాలా మలుపులున్నాయి. కుట్రలు, కుతంత్రాలు, హత్యా ప్రయత్నాలు దాటుకొని ఇంత వరకూ చేరిన నా ప్రయాణం ఈ కథలో కనపడుతుంది' అని అన్నారు. దర్శకుడు వడ్డి రామానుజం మాట్లాడుతూ.. 'ఈ సినిమాలో జగ్గారెడ్డి పాత్రతో పాటు మంచి ప్రేమకథకూడా ఉంటుంది. జగ్గారెడ్డి పాత్ర అద్దంలా ఉంటుంది. కానీ దాన్ని పగుల కొడితే అది ఒక ఆయుధం అవుతుంది. అదేఆయన పాత్ర. త్వరలోనే ఈ సినిమా ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు నడుస్తున్నాయి'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత జయలక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు.



# కత్తిరింపులతో ఎంపురాన్ కొత్త రూపం

అనూహ్యంగా రాజకీయ రంగు పులుముకున్న ఎల్2 ఎంపురాన్ కంటెంట్ గురించి అభ్యంతరాలు తలెత్తి దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్, రచయిత గోపి మురళి మీద విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఉద్దేశపూర్వకంగానే అభిమన్యు సింగ్ పోషించిన విలన్ పాత్రని హిందువుగా చూపించి ఇతర మతం బాధితులపై దారుణాలకు తెగబడినట్టు తప్పుడు సందేశం ఇచ్చారని పలువురు అభ్యంతరాలు లేవనెత్తారు. ఇది కాస్తా కోర్టుకి వెళ్లి లేనిపోని తలనెప్పులు తెస్తుందనిపించి టీమ్ రిపేర్లు చేసే పనిలో పడింది. తాజాగా అబ్జెక్షన్ అనిపించిన 17 కత్తిరింపులతో కొత్త వెర్షన్ రీ సెన్సార్ చేయించినట్టు మల్లువుడ్ సమాచారం. కొన్ని పాత్రల పేరు మార్చడంతో పాటు కాంట్రవర్సీకి దారి తీసిన పృథ్వీరాజ్ చైల్డ్ ఎపిసోడ్ లోని రేప్ సీన్ సైతం ట్రిమ్ చేసినట్టు వినికిడి. ఇవన్నీ బుధవారం నుంచి థియేటర్ స్క్రీనింగ్స్ లో అమలులోకి వస్తాయట. ఎల్2 ఎంపురాన్ బృందం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ నిజమేనని కేరళ రిపోర్ట్. దీని వల్ల తెలుగుతో పాటు ఇతర డబ్బింగ్ వెర్షన్లకు ఒరిగే ప్రయోజనం ఏమి లేదు. మలయాళంలో మాత్రం బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతున్న ఈ గ్యాంగ్ స్టర్ డ్రామా ఆల్రెడీ 100 కోట్ల గ్రాస్ దాటేయగా ఓవర్సీస్ లో ఫైనల్ రన్ లోపు పది మిలియన్ మార్క్ చేరుకుంటుందని అంచనా. ఇంకో ట్విస్ట్ ఏంటంటే పోస్ట్ ప్రొడక్షన్ అయ్యాక పృథ్వీరాజ్ మీద నమ్మకంతో మోహన్ లాల్ ఫైనల్ కాపీ చూడలేదట. ఒకవేళ ప్రివ్యూ వేసుకుని ఉంటే ముందే కొన్ని సన్నివేశాలను తీయించేవారని ఆయన సన్నిహితుల మాట.